మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK M.Sc., B.Ed.
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp : 9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి

మనం
జనం కోసం అక్షర యజ్ఞం...
ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు
శుక్రవారం | 07 | ఆగస్టు | 2026 | పేజీలు : 10

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి




2వ పేజీలో

- విశాఖ అభివృద్ధి, సంస్కృతిని ప్రతిబింబించేలా కార్యక్రమాలు నిర్వహించాలి
- వినూత్న శకటాలు, ఆకర్షణీయ సాంస్కృతిక ప్రదర్శనలకు ప్రాధాన్యం ఇవ్వాలి
- జేసీతో కలిసి ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్

**విశాఖపట్నం, ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా, గౌరవప్రదంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరితో కలిసి గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖపట్నం నగర అభివృద్ధి, సాంస్కృతిక వైభవం, ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు ప్రతిబింబించేలా వేడుకలను నిర్వహించాలన్నారు. శకటాల రూపకల్పనలో వినూత్నత ఉండాలని, ప్రజలను ఆకట్టుకునేలా కొత్త ఆలోచనలతో రూపొందించాలని చెప్పారు. విశాఖ ఎకనమిక్ రీజియన్ భావన, భవిష్యత్ అభివృద్ధి అవకాశాలను వివరిస్తూ వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో ప్రత్యేక శకటం రూపొందించాలని ఆదేశించారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సంజీవిని, పీసీపీఎన్‌డీటీ చట్ట అమలు,

## అక్రమంగా తరలిస్తున్న
# రేషన్ బియ్యం సీజ్
## వ్యక్తిపై కేసు నమోదు



**గాజువాక , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం స్వాధీన పరుచుకొని వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. నగర పోలీస్ కమిషనర్ మరియు ఎడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ శంకబ్రత బాగ్చి ఆదేశాల మేరకు సౌత్ ఏసిపి వై శ్రీనివాసరావు నేతృత్వంలో సిహెచ్. వాసు నాయుడు, ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ మరియు గాజువాక పోలీస్ స్టేషన్ సిబ్బంది విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో జింక్ గేటు వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా ఒక వ్యక్తి నిత్యావసర వస్తువుల చట్టం నిబంధనలను ఉల్లంఘిస్తూ అక్రమంగా బియ్యాన్ని రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. దీంతో సదరు వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని, బియ్యం లోడ్తో ఆటో రిక్షా ఏపీ 31 టిటి 2044 లో 900 కేజీల పిడిఎస్ బియ్యం తరలిస్తుండగా వాహనాన్ని స్వాధీనం (సీజ్) చేసారు. వాహనంలో ఉన్న బియ్యాన్ని కూడా పంచనామా

2వ పేజీలో



2వ పేజీలో

## ఆగస్టు 7, 8, 9 తేదీల్లో చట్ట విరుద్ధ బంద్‌లు, ర్యాలీల పిలుపులపై పోలీసు హెచ్చరిక

**కూనవరం , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** ఆగస్టు 7, 8, 9, 2026 తేదీల్లో కొన్ని సంఘాలు బంద్‌లు, ర్యాలీలు, ధర్నాలు తదితర కార్యక్రమాలకు పిలుపునిచ్చినట్లు జిల్లా పోలీసు శాఖ దృష్టికి వచ్చినట్లు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు తెలియజేయునదేమనగా, పోలవరం జిల్లా పరిధిలో ఎటువంటి ర్యాలీలు, రహదారి దిగ్బంధనలు లేదా బంద్‌ల నిర్వహణకు పోలీసు శాఖ నుంచి ఎలాంటి అనుమతి ఇవ్వలేదని స్పష్టం చేశారు. ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగించడం, ప్రభుత్వ



# గిరిజన ప్రజల అభ్యున్నతి, సంక్షేమమే లక్ష్యం

- ఏజెన్సీ ప్రాంతాల్లో గుర్తించిన సమస్యల పరిష్కారానికి చర్యలు
- ఎస్టీ వెల్ఫేర్ కమిటీ ఛైర్‌పర్సన్ మిరియాల శిరీషా దేవి

**విశాఖపట్నం , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధి, గిరిజనుల సంక్షేమం, విద్య, వైద్య సేవల మెరుగుదలే తమ కమిటీ ప్రధాన లక్ష్యమని ఏపీ శాసనసభ షెడ్యూల్డ్ తెగల సంక్షేమ కమిటీ ఛైర్‌పర్సన్ మిరియాల శిరీషా దేవి పేర్కొన్నారు. మూడు రోజులుగా నిర్వహించిన ఏజెన్సీ ప్రాంతాల పర్యటనలో గుర్తించిన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. విశాఖపట్నం కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో గురువారం నిర్వహించిన సమీక్షా సమావేశం అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. కమిటీ సభ్యులు పేరాబత్తుల రాజశేఖరం, నిమ్మక జయకృష్ణ పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా మొదట పోలవరం జిల్లా, రంపచోడవరం నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులు, గిరిజన సంక్షేమ పాఠశాలలను సందర్శించామని తెలిపారు. అక్కడ గుర్తించిన సమస్యలపై సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. మూడు నుంచి నాలుగు నెలల్లో పరిస్థితుల్లో మార్పు కనిపించాలని, తదుపరి పర్యటన నాటికి సమస్యలు పరిష్కారమై ఉండాలని సూచించినట్లు వెల్లడించారు. అరకు, పాడేరు, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

**ఒకటి తరువాయి**

ఆరోగ్య సేవల విస్తరణ, విద్యారంగ ప్రగతి, పరిశ్రమల శాఖ పురోగతి, నూతన ప్రాజెక్టులు వంటి అంశాలను ప్రతిబింబించే ప్రత్యేక శకటం ఏర్పాటు చేయాలన్నారు. పర్యాటక ప్రాజెక్టులు, జీవీఎంసీ అభివృద్ధి కార్యక్రమాలు, ఇతర ప్రాధాన్యత రంగాలకు సంబంధించిన అంశాలను కూడా శకటాల్లో ప్రదర్శించాలని పేర్కొన్నారు.సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందించాలని, విద్యాశాఖ ఆధ్వర్యంలో కనీసం అరగంటపాటు నాణ్యమైన ప్రదర్శనలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. విశాఖ సంస్కృతి, సంప్రదాయాలు, రాష్ట్ర ప్రగతిని ప్రతిబింబించే అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పోలీస్ శాఖ, ఎన్‌సీసీ, సీఆర్పీఎఫ్, నేవీ తదితర దళాల బృందాలు గార్డ్ ఆఫ్ హానర్‌లో పాల్గొనేలా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరేడ్‌లో రక్షణ దళాల ప్రతిభ, దేశభక్తి, క్రమశిక్షణ ప్రతిబింబించేలా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు.వేడుకల నిర్వహణకు సంబంధించిన ప్రాంగణాన్ని పూర్తిస్థాయిలో చదును చేసి గ్రౌండ్ క్లియరెన్స్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వేదిక అలంకరణ, వీఐపీ సీటింగ్ ఏర్పాట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ నాణ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. వేడుకల ప్రాంగణంలో వివిధ ప్రభుత్వ శాఖల అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా 20 స్టాళ్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రజలకు ఉపయోగకరమైన సమాచారాన్ని అందించేలా శాఖలు తమ ప్రదర్శనలను సిద్ధం చేయాలని సూచించారు. ఉత్తమ సేవలు అందిస్తున్న అధికారులు, సిబ్బంది, సంస్థలను గుర్తించి రాష్ట్ర, జిల్లా స్థాయి పురస్కారాలకు సిఫారసు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆహ్వాన పత్రికలను ముందుగానే సిద్ధం చేసి సంబంధిత అతిథులకు అందజేయాలన్నారు. ముఖ్య అతిథి ప్రసంగం, కార్యక్రమాల షెడ్యూల్, ప్రోటోకాల్ అంశాలను ముందస్తుగా సిద్ధం చేయాలని పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు విశాఖపట్నం అభివృద్ధికి అద్దం పట్టేలా, ప్రజల్లో దేశభక్తి భావనను పెంపొందించేలా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ రవీందర్ ధామా, డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు, ఆర్డీవో దిలీప్ చక్రవర్తి, పోలీసు శాఖ, వీఎంఆర్డీఏ, జీవీఎంసీ, విద్య, వైద్య ఆరోగ్య, పర్యాటక తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆగస్టు 7, 8, 9 తేదీల్లో చట్ట విరుద్ధ బంద్‌లు, ర్యాలీల పిలుపులపై పోలీసు హెచ్చరిక

**ఒకటి తరువాయి**

కార్యాలయాలు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలను బలవంతంగా మూసివేయించడం, ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం, ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆస్తులకు నష్టం కలిగించడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరించడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, బంద్‌లు నిర్వహించినా, వాటిలో పాల్గొన్నా లేదా ఇతరులను ప్రేరేపించినా సంబంధిత వ్యక్తులపై భారతీయ న్యాయ సంహిత తో పాటు అమలులో ఉన్న ఇతర చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం అవసరమైన అన్ని భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు ఎటువంటి వదంతులు, సామాజిక మాధ్యమాల్లో ప్రచారమవుతున్న అసత్య సమాచారాన్ని నమ్మకుండా తమ దైనందిన కార్యకలాపాలను యథావిధిగా కొనసాగించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ విజ్ఞప్తి చేశారు.

# రేషన్ బియ్యం సీజ్

**ఒకటి తరువాయి**

నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. స్వాధీనం చేసుకున్న బియ్యం ఎక్కడి నుంచి తీసుకువచ్చారు, ఎక్కడికి తరలిస్తున్నారు, ఈ వ్యవహారంలో ఇతరుల ప్రమేయం ఉందా అనే అంశాలపై విచారణ కొనసాగుతోంది.నిత్యావసర వస్తువుల అక్రమ నిల్వ, రవాణా లేదా మళ్లింపుకు సంబంధించిన సమాచారం తెలిసిన ప్రజలు సమీప పోలీస్ స్టేషన్కు తెలియజేయవలసిందిగా కోరడమైనది. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.

# గిరిజన ప్రజల అభ్యున్నతి, సంక్షేమమే లక్ష్యం

**ఒకటి తరువాయి**

పర్యటించి గిరిజనులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను గుర్తించామన్నారు. సంబంధిత శాఖల అధికారులతో చర్చించి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు చెప్పారు.గిరిజనులకు రిజర్వేషన్ల ప్రకారం దక్కాల్సిన ఉద్యోగాలు, పోస్టింగ్‌లు, రోస్టర్ పాయింట్ల అమలుపై సమగ్రంగా సమీక్షించినట్లు తెలిపారు. వివిధ శాఖల్లో గిరిజనులకు కల్పిస్తున్న అవకాశాలు, ప్రాధాన్యతలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నామని చెప్పారు. ఇల్లు లేని అర్హులైన గిరిజన కుటుంబాలకు పక్కా గృహాలు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. పీఎం సూర్యఘర్ పథకం వంటి సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు గిరిజనులకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించామన్నారు. డీఆర్‌డీఏ ద్వారా చిన్నతరహా యూనిట్లు ఏర్పాటు చేసి గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని చెప్పామన్నారు. విశాఖ జిల్లాలో 22 వేల మందికి పైగా గిరిజనులు నివసిస్తున్నారని, వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించినట్లు గుర్తు చేశారు. గిరిజనులను అభివృద్ధి ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. పర్యటనలో గుర్తించిన సమస్యలు, అవసరమైన చర్యలపై సమగ్ర నివేదికను శాసనసభ స్పీకర్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. మరో మూడు నుంచి నాలుగు నెలల్లో మళ్లీ సమీక్ష నిర్వహించి శాఖల వారీగా పురోగతిని పరిశీలిస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోని గిరిజనుల సంక్షేమం కోసం కమిటీ విస్తృత స్థాయిలో పర్యటనలు కొనసాగిస్తుందని, ప్రజలు తమ సమస్యలను కమిటీ దృష్టికి తీసుకువస్తే వాటిని ప్రభుత్వ స్థాయికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని శిరీషా దేవి పేర్కొన్నారు.

**మారికవలస గురుకులంపై ప్రశంసలు**

విశాఖపట్నం పర్యటనలో భాగంగా మారికవలసలోని గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభ పాఠశాలను సందర్శించామని, విద్యార్థులతో కలిసి భోజనం చేసి, ఆహార నాణ్యత, పరిశుభ్రత, విద్యా ప్రమాణాలను పరిశీలించామని గుర్తు చేశారు. ఇతర ప్రాంతాలతో పోలిస్తే విశాఖపట్నంలోని గిరిజన గురుకులాల్లో మెరుగైన వసతులు ఉన్నాయని శిరీషా దేవి తెలిపారు. విద్యార్థులకు అందుతున్న విద్య, భోజనం, వసతి సదుపాయాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

# ఆరు బెల్ట్ షాపులపై దాడి - 55 మద్యం బాటిళ్లు స్వాధీనం



**భీమునిపట్నం , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** సీఐ దివాకర్ యాదవ్ ఆదేశాలు మేరకు పోలీసులు భీమిలి టౌన్ పరిధిలో గురువారం బెల్ట్ షాపులపై విస్తృత దాడులు చేశారు. ఈ దాడుల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న 6 మంది నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి మొత్తం 55 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. భీమిలి గంటస్తంభం వద్ద అమరాన నూక రాజు నుండి 6 బాటిళ్లు, ఎగువ పేట లో కారి నర్సియ్యమ్మ నుండి 8 బాటిళ్లు, పుక్కల్లా దాసు నుండి 14 బాటిళ్లు, చిన్న బజార్ జల్లలమూడి జయకృష్ణ నుండి 9 బాటిళ్లు, సంగీవలస గ్రామం లో కనగళ్ల మసేను నుండి 11 బాటిళ్లు, కోడిమాలి రాజు నుండి 7 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని వారిపై ఎక్సైజ్ చట్టం కింద కేసులు నమోదు చేసి తదుపరి విచారణ చేపట్టారు. అక్రమ మద్యం విక్రయాలు, బెల్ట్ షాపులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఇలాంటి వాటిపై కఠిన చర్యలు తప్పవని సి.ఐ హెచ్చరించారు.

# ఉరివేసుకుని వ్యక్తి మృతి

**భీమునిపట్నం , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** ఉరి వేసుకుని ఆత్మహత్యయత్నానికి పాల్పడిన వ్యక్తి విశాఖపట్నం కేజీహెచ్ లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. భీమిలి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం జీవీఎంసీ 4 వ వార్డు మంగమారిపేట, కె. నగరపాలెం గ్రామానికి చెందిన సూరద అప్పలరాజు (41) ఈ నెల 4 వ తేదీ మంగళవారం సాయంత్రం తన నివాసంలో ఉరివేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను ముందుగా గీతం ఆసుపత్రికి, అనంతరం మెరుగైన వైద్యం కోసం కింగ్ జార్జ్ ఆసుపత్రి (కేజీహెచ్), విశాఖపట్నంకు తరలించగా, చికిత్స పొందుతూ 06 వ తేదీ గురువారం ఉదయం 10.13 గంటలకు మృతి చెందాడు. మృతుడి భార్య సూరద ఎల్లయ్యమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు భీమునిపట్నం పోలీస్ స్టేషన్‌లో ఉరివేసుకుని మృతి చెందిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలియచేసారు.

## ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్‌కు సహాయపడుతున్న సాంకేతికత

**విశాఖపట్నం , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ సాంకేతికత, ఆటోమేషన్‌పై నిరంతరంగా పెడుతున్న పెట్టుబడులు, ఇతర వ్యయ నియంత్రణ చర్యలు, 2027 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో సేవింగ్స్ విభాగానికి సంబంధించిన 'కాస్ట్ టు ప్రీమియం నిష్పత్తిని' 13.6 శాతం కి తగ్గించడంలో కీలక పాత్ర పోషించాయి. కంపెనీ తన వ్యాపారాన్ని విస్తరిస్తున్నప్పటికీ, గతేడాదితో పోలిస్తే ఈ నిష్పత్తి 50 బేసిస్ పాయింట్లు తగ్గింది. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో డిజిటల్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు మేము చేసిన పెట్టుబడులు కస్టమర్లకు సాధికారత కల్పించడమే కాకుండా, వారి పాలసీ లైఫ్ సైకిల్ అంతటా మెరుగైన అనుభవాన్ని అందించేందుకు దోహదపడ్డాయి. కొత్త కస్టమర్లను ఆకర్షించడం, డిస్ట్రిబ్యూటర్ల పనితీరును మెరుగుపరచడం, సేవలు మరియు కార్యాచరణ సామర్థ్యాన్ని పెంచడానికి మేము ఏఐ, అనలిటిక్స్ మరియు ఐసీఐసీఐ ప్రూ పార్ట్‌నర్ స్టాక్, ఐప్రూ ఎడ్జ్ వంటి ప్లాట్‌ఫామ్‌లను విస్తృతంగా ఉపయోగిస్తున్నాం. మేము మా టెక్నాలజీ స్టాక్‌ను రూపొందించినప్పుడు, ఆటోమేషన్ మాత్రమే మా లక్ష్యం కాదు. మ్యాన్యువల్ విధానాల్లో ఇమిడి ఉండే శ్రమను, ఖర్చును తగ్గించడమే ప్రధాన ఉద్దేశం. దీనివల్ల కస్టమర్లకు పొదుపు ప్రయోజనాలు సమర్థవంతంగా చేరుతాయి, అలాగే వేగవంతమైన, మెరుగైన అనుభవం లభిస్తుంది. అదే ఆలోచన ఇప్పుడు మా కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగు పర్చుకోవడంలో ఎంతగానో ఉపయోగపడుతోంది" అని ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ వీతీ. గణేశన్ సౌందిరమ్ తెలిపారు. పాలసీ దరఖాస్తు నుండి జారీ చేసేవరకు అనుసరిస్తున్న విధానాలను పునఃసమీక్షించడం ద్వారానే సామర్థ్యాలను గణనీయంగా మెరుగుపర్చుకోవడం సాధ్యపడిందన్నారు

## పరారీలో ఉన్న గంజాయి నిందితుడి అరెస్ట్




**ముంచంగిపుట్టు , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** గంజాయి అక్రమ రవాణా చేస్తూ పోలీసులకు చిక్కి తప్పించుకుని తిరుగుతున్న నిందితుడిని పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.గత నెల 13న ఒడిస్సాలోని చిత్రకొండ బ్లాక్ నుండి అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన 1373.72 కిలోల గంజాయి కేసులో నిందితుడు అయిన ఏ 1 మాధబ్ను కుజభంగి జంక్షన్ వద్ద ముంచింగిపుట్టు పోలీసులు , రెవెన్యూ సిబ్బంది అరెస్ట్ చేశారు.జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్, ఆదేశాల మేరకు గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నామని,ఈ కేసులో పరారీలో ఉన్న మిగతా నిందితులను కూడా త్వరలోనే పట్టుకుంటామని సీఐ ఎస్. లక్ష్మణ రావు తెలిపారు.

# భారత రోలర్ స్కేటింగ్ హాకీ జట్టు కెప్టెన్‌గా గీతం విద్యార్థి

**భీమునిపట్నం , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థులు తమ క్రీడా నైపుణ్యంతో అంతర్జాతీయ మరియు రాష్ట్ర స్థాయి ఛాంపియన్‌షిప్‌లలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి విశ్వవిద్యాలయానికి గర్వకారణంగా నిలిచారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో బిబిఎ మూడవ సంవత్సరం విద్యార్థి మనీష్, భారత్ రోలర్ స్కేటింగ్ హాకీ జట్టు నాయకుడిగా(కెప్టెన్) ఎంపికయ్యారు. ఆగస్టు 3 నుండి 10 వరకు చైనాలోని లిషుయ్ నగరంలో జరుగుతున్న ప్రతిష్టాత్మక "ఆసియా-ఓషియానియా క్లబ్స్ ఛాంపియన్స్ కప్ " రోలర్ హాకీ టోర్నమెంట్‌లో ఆయన భారత జాతీయ జట్టుకు నాయకత్వం వహిస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో దేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ కెప్టెన్‌గా వ్యవహరించడం రోలర్ స్కేటింగ్ క్రీడారంగంలో విశేష మైలురాయిగా నిలిచింది. గీతం ప్రథమ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సిఎసఇ) విద్యార్థి దుదేకుల షాన్ మీరాజ్ ఆగస్టు 1, 2026న విజయవాడలోని మేరీ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో జరిగిన 23వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచారు. పురుషుల అండర్-21 విభాగంలో పోటీపడిన షాన్ మీరాజ్ తమ నైపుణ్యంతో మొదటి స్థానంలో నిలిచి రెండు పతకాలను కైవసం చేసుకున్నారు. రాష్ట్ర స్థాయిలో సాధించిన ఈ జంట విజయాలతో ఆయన త్వరలో జరగనున్న సౌత్ ఇండియన్ లెవెల్ కరాటే ఛాంపియన్‌షిప్‌కు ఎంపికయ్యారు.



అంతర్జాతీయ,జాతీయ స్థాయిలో గీతం పేరును చిలబెట్టిన క్రీడాకారులు మనీష్, దుదేకుల షాన్ మీరాజ్‌లను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎరోల్ డిసౌజా, గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, గీతం కేంపస్ లైఫ్ సమాయడీన్ అరుణ్‌కార్తిక్, వివిధ కళాశాలల డీన్‌లు, డైరక్టర్లు, అధ్యాపకులు విద్యార్థుల అంకితభావాన్ని కొనియాడుతూ, వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశానికి కీర్తిప్రతిష్టలు తేవాలని ఆకాంక్షించారు.

# గజ్జల చప్పుడుతో చైతన్యం రగిలించిన గద్దర్ కు దేవరాపల్లిలో ఘన నివాళి

**దేవరాపల్లి , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** "జనం పాటకు ప్రాణం పోసిన గాయకుడు, ప్రజా యుద్ధ నౌక గద్దర్" అంటూ మూడవ వర్ధంతి సందర్భంగా దేవరాపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ కళా వేదిక వద్ద గురువారం ఘనంగా నివాళులు అర్పించారు.అంబేద్కర్ ఆశయ సాధన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, స్మృతి గీతాలు ఆలపించారు.కార్యక్రమంలో పాటల తూటా ఉదయ్ భాస్కర్ మాట్లాడుతూ "జన చైతన్యాన్ని రగిలించే జనం పాటకు జీవకణం గద్దర్. పాటే ఊపిరిగా, ప్రజా చైతన్యమే నాందిగా కాళ్లకు గజ్జలు కట్టి, గోసి, గొంగడి వేసి దేశమంతా తిరిగి అణగారిన వర్గాల గొంతు అయ్యారు" అని కొనియాడారు. ఆయన రాసి పాడిన పాటల్లో పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా,సిరిమల్లె చెట్టు కింద లచ్చిమమ్మ,తెలుగు తల్లి వందనాలు వందనాలమ్మో ,బాబా సాహెబ్ నీకు జోహార్లు,ఆగదు ఆగదు ఆగదు ఈ ఆకలి పోరు ఆగదు, వందనమో వందనమ్మా నా చెల్లి స్వర్ణమ్మ,దళిత



పులులమ్మ వంటి వందలాది పాటలు ప్రజా ఉద్యమాలకు ఊపిరి పోశాయని గుర్తు చేశారు.ప్రజా కళాకారుడు డప్పు రాజు గద్దర్ స్మృతి గీతాలను డప్పు వాయిద్యంతో ఆలపించి సభికులను ఉత్తేజపరిచారు.తెలంగాణ ఉద్యమం నుంచి దళిత, గిరిజన, కార్మిక హక్కుల పోరాటాల వరకు గద్దర్ పాట ఒక ఆయుధంగా మారింది.సామాజిక అసమానతలపై ప్రశ్నించే వందల పాటలు రచించి, స్వయంగా గానం చేశారు.గోసి, గొంగడి, గజ్జలు ఆయన గుర్తింపు చిహ్నాలుగా నిలిచాయి.నేటికీ యువత, కళాకారులు గద్దర్ పాటలతోనే ఉద్యమ స్ఫూర్తి పొందుతున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, సంఘ మండల అధ్యక్షుడు కాటపల్లి అప్పారావు, కార్యదర్శి పతివాడ నాగభూషణం, కోశాధికారి కంచిమాల అప్పారావు, సమన్వయకర్త సబ్బవరపు మాలిబాబు, నాయకులు తెరపల్లి శ్రీరామ్, వెలుసూరి అప్పలశెట్టి, కంకడాల దేముడు, తాడి గంగరాజు, ఉల్లి రాములమ్మ తదితరులు పాల్గొని గద్దర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ప్రతిజ్ఞ చేశారు

# జైతవరం లో అభివృద్ధి పథకాలు పై డోర్ టు డోర్ సర్వే




**అనకాపల్లి / చీడికాడ , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా చీడికాడ మండలం జైతవరం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా ప్రారంభించిన డోర్ టు డోర్ రెండేళ్ళ నమ్మకం అభివృద్ధి పై ఇంటి ఇంటికి కరపత్రాలు పంచి పథకాలు పై ప్రజల్లో అవగాహన కల్పించి న జైతవరం ఎంపీటీసీ పైల ముత్యాల నాయుడు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ దోకాల అక్కునాయుడు, మాజీ ఎంపీటీసీ పైల రమణ, బూత్ ఇంచార్జి కాశీ వెంకటేష్ రావు, మోహన్, నాయకులు అచింనాయుడు, వెంకటేష్,సత్తిబాబు, పాల్గొన్నారు.

# ఓడరేవులు శ్రేయస్సుకు ద్వారాలు

## సమీకృత బహుళరవాణా లాజిస్టిక్స్ భవిష్యత్ వృద్ధిని నడిపిస్తుంది" : దేవేంద్ర కుమార్, ఐఆర్‌టిఎస్




**విశాఖపట్నం, ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లాజిస్టిక్స్ సహకారంతో, "ది విశాఖపట్నం పివట్ -- బిల్డింగ్ ఆన్ ఇంటిగ్రేటెడ్ ఈస్ట్ కోస్ట్ లాజిస్టిక్స్ కారిడార్" అనే ఇతివృత్తంతో కాన్ఫరెన్స్ ఆన్ పోర్ట్స్ �& లాజిస్టిక్స్ యొక్క రెండవ ఎడిషన్‌ను విశాఖపట్నంలోని హోటల్ నోవోటెల్‌లో నిర్వహించింది. ఈ సమావేశానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఓడరేవులు, ... నుండి సీనియర్ ప్రతినిధులు హాజరయ్యారు. స్వాగతో పన్యాసం చేస్తూ, సీఐఐ విశాఖపట్నం జోన్ ఛైర్మన్ శ్రీ జి. కృష్ణ మోహన్ మాట్లాడుతూ, సాంప్రదా యకంగా సరుకు రవాణా కోసం పాత పద్ధతులపై ఆధారపడిన ఓడరేవులు మరియు లాజిస్టిక్స్ రంగాన్ని ఆవిష్కరణలు, సాంకేతికతలు అంతకంతకూ వేగంగా మారుస్తున్నాయని అన్నారు. డిజిటలైజేషన్, ఆటోమేషన్ మరియు అధునాతన సాంకేతికతలు ఇతర రంగాలను మార్చిన విధంగానే లాజిస్టిక్స్ రంగంలో కూడా పెను మార్పులు తీసుకువస్తున్నాయని ఆయన గమనించారు. అనుభవజ్ఞులైన విధాన రూపకర్తలు మరియు రంగ నాయకుల నుండి నేర్చుకోవడానికి, కొనసాగుతున్న పరిణామాలను అర్థం చేసుకోవడానికి, భవిష్యత్ పరివర్తన కోసం తమ సంస్థలను సిద్ధం చేసుకోవడానికి పరిశ్రమ భాగస్వాములకు ఈ సదస్సు ఒక అవకాశాన్ని కల్పిస్తోందని ఆయన అన్నారు. ప్రధానోపన్యాసం చేస్తూ, సీఐఐ ఆంధ్రప్రదేశ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ జి. సంబశివరావు, నగరాలు మరియు పారిశ్రామిక ప్రాంతాల ఆర్థికాభివృద్ధిని నడిపించడంలో ఓడరేవుల పాత్రను ప్రముఖంగా ప్రస్తావించారు. విశాఖపట్నం ఒక మత్స్యకారుల స్థావరం నుండి ఒక ప్రధాన పారిశ్రామిక కేంద్రంగా పరిణామం చెందడం, ఓడరేవుల ఆధారిత అభివృద్ధి ప్రాముఖ్యతను చాటిచెబు తోందని ఆయన అన్నారు. పారిశ్రామిక వృద్ధి, ఎగుమతులు మరియు దిగుమతులకు మద్దతుగా రోడ్డు, రైలు, సముద్ర మరియు వాయు మార్గాల అనుసంధానాన్ని ఒక సమీకృత నెట్‌వర్క్‌గా అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఓడరేవులు ప్రస్తుతం సుమారు 198 మిలియన్ టన్నుల సరుకును నిర్వహిస్తున్నాయని, దాదాపు 500 మిలియన్ టన్నుల సరుకును నిర్వహించాలన్న రాష్ట్ర ఆకాంక్షను సాధించడానికి బలమైన రైల్వే తరలింపు, రోడ్డు అనుసంధానం, పైప్‌లైన్‌లు, లాజిస్టిక్స్ టెర్మినళ్లు మరియు ఫస్ట్-మైల్, లాస్ట్-మైల్ మౌలిక సదుపాయాలు అవసరమని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు మౌలిక సదుపాయాల ఏకీకరణ, సరుకు రవాణా ఆధారిత పారిశ్రామిక అభివృద్ధి, వాణిజ్య సౌలభ్యం, సాంకేతిక పరిజ్ఞాన స్వీకరణ, ప్రైవేట్ పెట్టుబడులు, పర్యావరణ సుస్థిరత కీలక ప్రాధాన్యతలని డాక్టర్ జి. సంబశివరావు మరింతగా నొక్కి చెప్పారు. పారిశ్రామిక పార్కులు, తయారీ క్లస్టర్లను గిడ్డంగులు, కంటైనర్ సౌకర్యాలు, సరుకు ఏకీకరణ కేంద్రాలు, బహుళ రవాణా వ్యవస్థలతోఅనుసంధానించాలని ఆయన పిలుపునిచ్చారు. ఓడరేవులు, కస్టమ్స్, టెర్మినల్ ఆపరేటర్లు, ప్లాంట్ క్వారంటైన్, ఎఫ్ఎస్ఎస్ఏఐ, ఇతర నియంత్రణ సంస్థల మధ్య మెరుగైన సమన్వయం, అలాగే విధానాలను మరింత సరళీకరించడం వల్ల వ్యాపారం చేసే సౌలభ్యం, వేగం రెండూ మెరుగుపడతాయని ఆయన అన్నారు. ప్రభుత్వం, పరిశ్రమలు, మౌలిక సదుపాయాల సంస్థల మధ్య నిర్మాణాత్మక భాగస్వామ్యాన్ని సులభతరం చేయడానికి సీఐఐ కట్టుబడి ఉ ందని ఆయన పునరుద్ఘాటించారు. ప్రత్యేక ప్రసంగం చేస్తూ, ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డ్ రైల్వేస్ & లాజిస్టిక్స్ సలహాదారు, ఐఆర్‌టిఎస్ (రిటైర్డ్) ఆర్. ధనంజ యులు, స్వర్ణ ఆంధ్ర విజన్ 2047 కింద లాజిస్టిక్స్‌కు ప్రాధాన్యత స్థానం కల్పించబడిందని, దీని ద్వారా ఆంధ్రప్రదేశ్ 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని ఆకాంక్షిస్తోందని అన్నారు. ప్రభుత్వం ప్రపంచ ప్రమాణాలతో కూడిన లాజిస్టిక్స్ కారిడార్లను ప్రణాళిక చేస్తోందని, భారతదేశ తూర్పు తీరానికి ఆంధ్రప్రదేశ్‌ను లాజిస్టిక్స్ కేంద్రంగా నిలపాలని లక్ష్యంగా పెట్టుకుందని ఆయన పేర్కొన్నారు. 1,053 కిలోమీటర్లకు పైగా విస్తరించి ఉన్న తీరప్రాంతంతో, ఈ రాష్ట్రం ఓడరేవుల ఆధారిత పారిశ్రామికీకరణ, సముద్రయాన అభివృద్ధి మరియు ఆర్థిక వృద్ధికి గణనీయమైన సామర్థ్యాన్ని కలిగి ఉందని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఒక ప్రధాన ఓడరేవు, ఐదు కార్యాచరణలో ఉన్న చిన్న ఓడరేవులు ఉన్నాయని, వీటి మొత్తం వార్షిక సామర్థ్యం సుమారు 30 కోట్ల టన్నులని, ఇది ప్రస్తుత ఓడరేవు వ్యవస్థలో వృద్ధికి గణనీయమైన అవకాశాన్ని కల్పిస్తోందని శ్రీ ధనంజయులు అన్నారు. ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డ్ ద్వారా కొత్త ఓడరేవుల అభివృద్ధిని ఆయన ప్రముఖంగా ప్రస్తావిస్తూ, మూడు ఓడరేవు ప్రాజెక్టులలో సుమారు ?17,400 కోట్లు పెట్టుబడి పెడుతున్నట్లు తెలిపారు. రిఫైనరీలు, తయారీ సౌకర్యాలు, ఓడరేవు ఆధారిత పరిశ్రమలు మరియు ఆర్థిక క్లస్టర్లను ఆకర్షించడానికి ఓడరేవుల సమీపంలో భూమిని కూడా అందుబాటులోకి తెస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రధాన పరిశ్రమలు ప్రత్యేక ఓడరేవు మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసుకుని, ఎకానమీస్ ఆఫ్ స్కేల్ ప్రయోజనాలను పొందేందుకు వీలుగా, రాష్ట్ర ప్రభుత్వం అదనంగా క్యాప్టివ్-పోర్ట్ విధానంపై కూడా పనిచేస్తోందని తెలిపారు. నేషనల్ లాజిస్టిక్స్ డేటా సర్వీసెస్ లిమిటెడ్ సహకారంతో అభివృద్ధి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక డిజిటల్ లాజిస్టిక్స్ డాష్‌బోర్డ్‌తో సహా, రాష్ట్ర ప్రభుత్వ సాంకేతికత ఆధారిత లాజిస్టిక్స్ కార్యక్రమాలను కూడా ఆయన వివరించారు. ఈ ప్లాట్‌ఫామ్ ఓడరేవులు, రైల్వేలు, రహదారులు, విమానాశ్రయాలు మరియు గిడ్డంగులకు సంబంధించిన డేటాను ఏకీకృతం చేసి, సరుకు రవాణా ప్రవాహాలు, రహదారి రద్దీ, ప్రయాణ వేగం, గిడ్డంగి సామర్థ్యం, ??నిరీక్షణ సమయం, గేట్ వద్ద నిలుపుదల, నౌక మరియు బెర్త్ కార్యకలాపాలపై స్పష్టతను అందిస్తుంది. ట్రక్ ఆపరేటర్లు, సరుకు యజమానులు మరియు డ్రైవర్లను అనుసంధానించడానికి, ఖాళీ ట్రక్కుల రాకపోకలను తగ్గించడానికి మరియు పారదర్శక ధరల నిర్ధారణను సులభతరం చేయడానికి రూపొందించిన ప్రతిపాదిత ట్రాన్స్‌పోర్ట్ కనెక్ట్ అప్లికేషన్ గురించి కూడా ఆయన ప్రస్తావించారు. లాజిస్టిక్స్ సంబంధిత సంస్థలను ఒక ఉమ్మడి సంస్థాగత చట్రం కిందకు తీసుకురావడానికి మరియు సమన్వయంతో కూడిన మౌలిక సదుపా యాల ప్రణాళికను రూపొందించడానికి వీలుగా ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లాజిస్టిక్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌ను కూడా ప్రతిపాదిస్తోంది. విశాఖపట్నం పోర్ట్ అథారిటీ డిప్యూటీ ఛైర్‌పర్సన్, ఐఎఎస్ అధికారిణి అయిన రోష్ని అపరంజి కొరటి, కీలకోప న్యాసం చేస్తూ, ఈ సదస్సు వంటి వేదికలు ఓడరేవ ులు, రైల్వేలు, పరిశ్రమలు, షిప్పింగ్ లైన్లు, కస్టమ్స్ మరియు ప్రభుత్వ సంస్థలకుసహకరించు కోవడానికి, సమాచారాన్ని పంచుకోవడానికి మరియు కార్యాచరణపరమైన పరిమితులను పరిష్కరించుకోవ డానికి వీలు కల్పిస్తాయని అన్నారు. విశాఖపట్నం పోర్ట్ వివిధ రకాల సరుకులను నిర్వహిస్తుందని, దీనికి పలు వర్గాల భాగస్వాముల మధ్య నిరంతర సమన్వయం అవసరమని ఆమె గమనించారు. ప్రత్యక్ష సంభాషణ మరియు సన్నిహిత సంస్థాగత సహకారం తరచుగా రద్దీ మరియు సరుకు రవాణా సమస్యలను మరింత త్వరగా పరిష్కరించడంలో సహాయపడతాయని ఆమె అన్నారు. సరుకుల తరలింపును బలోపేతం చేయడానికి విశాఖపట్నం పోర్ట్ అథారిటీ చేపడుతున్న మౌలిక సదుపాయాల మెరుగుదలలను రోష్ని ప్రముఖంగా ప్రస్తావిం చారు. రైల్వే కార్యకలాపాల అంతరాయం లేకుండా రహదారిపై రాకపోకలను సులభతరం చేసేందుకు, తొమ్మిది రైల్వే క్రాసింగ్‌లపై అంతర్గత ఫ్లైఓవర్‌లు మరియు ఎలివేటెడ్ రోడ్లను సుమారు ?334 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించాలని పోర్ట్ ప్రతిపా దించింది. కవర్ చేసిన కార్గో-నిల్వ సౌకర్యాలు, రక్షణ జాలీలు మరియు గాలిలో ఎగిరే ధూళిని నియంత్రించే ఇతర వ్యవస్థలతో సహా పర్యావరణ సమస్యలను పరిష్కరించడానికి తీసుకుంటున్న చర్యలను కూడా ఆమె వివరించారు. కార్గో వృద్ధి మరియు ఆర్థిక కార్యకలాపాలను సులభతరం చేస్తూనే, పర్యావరణ పరిరక్షణ చర్యలను క్రమంగా మెరుగుపరచడానికి పోర్ట్ అథారిటీ కట్టుబడి ఉందని ఆమె భాగస్వాములకు హామీ ఇచ్చారు. భారత ప్రభుత్వ రైల్వే మంత్రిత్వ శాఖ, రైల్వే బోర్డు ట్రాఫిక్ అదనపు సభ్యులు, ఐఆర్‌టిఎస్ దేవేంద్ర కుమార్ ప్రారంభోపన్యాసం చేస్తూ, ఓడరేవులు శ్రేయస్సుకు ద్వారాలని, సరుకు రవాణా పరిమాణాలు పెరిగేకొద్దీ ఓడరేవులకు, వాటి అంతర్భాగాలకు మధ్య సమర్థవంతమైన అనుసంధానం అత్యవసరమని అన్నారు. ఓడరేవులు, లాజిస్టిక్స్ ఒకే నాణేనికి రెండు వైపులాంటివని, సముద్ర మార్గాలు, పారిశ్రామిక కేంద్రాలు, అంతర్గత మార్కెట్ల మధ్య సరుకు రవాణాను సులభతరం చేయడంలో రైల్వేలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సదస్సులోని అంశాలు, బెర్త్ నుండి అంతర్భాగాల వరకు, ఫ్యాక్టరీ గేట్ నుండి గ్లోబల్ గేట్‌వే వరకు, వృద్ధికి ద్వారాల వరకు ఉన్న పూర్తి లాజిస్టిక్స్ గొలుసును సముచితంగా ప్రస్తావించాయని ఆయన అన్నారు. రైల్వే మంత్రిత్వ శాఖ అనేక సంస్కరణలను చేపడుతోందని, వాటిలో చాలా వరకు సరుకు రవాణాకు సంబంధించినవని, ఇవి ఓడరేవులు, పరిశ్రమలు మరియు లాజిస్టిక్స్ ఆపరేటర్లకు ప్రయోజనం చేకూరుస్తాయని దేవేంద్ర కుమార్ అన్నారు. డిజిటల్ సంస్కరణలు మరియు సరుకు రవాణా సమాచారానికి మెరుగైన ప్రాప్యత, మెరుగైన ప్రణాళికకు మరియు సరుకు లభ్యతను స్పష్టంగా చూడటానికి తోడ్పడతాయని ఆయన తెలిపారు. సరుకు ప్రవాహాలను విశ్లేషించడానికి ఫ్రైట్ ఆపరేషన్స్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌కు పరిమిత ప్రాప్యత కల్పించాలన్న అభ్యర్థనను రైల్వే బోర్డు పరిశీలిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఒడిశా, ఝార్ఖండ్ మరియు పొరుగు రాష్ట్రాల్లోని ఖనిజ సంపన్న ప్రాంతాలకు సమీపంలో ఉండటం వల్ల రైల్వే సరుకు రవాణాకు తూర్పు తీరం వ్యూహాత్మకంగా ముఖ్యమైనదని ఆయన ఇంకా గమనించారు. వేగవంతమైన తరలింపును సులభతరం చేయడానికి మరియు భవిష్యత్ సరుకు రవాణా వృద్ధికి అనుగుణంగా సామర్థ్య పెంపు మరియు మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులను చేపడుతున్నారు. విశాఖపట్నంలో ప్రధాన కార్యాలయంతో దక్షిణ తీర రైల్వే జోన్ ఏర్పాటు ఈ ప్రాంతానికి మరింత సంస్థాగత దృష్టిని తీసుకువస్తుందని, వేగవంతమైన నిర్ణయాలను సులభతరం చేస్తుందని మరియు స్థానిక లాజిస్టిక్స్ పరిమితులను మరింత సమర్థవంతంగా పరిష్కరించడానికి వీలు కల్పిస్తుందని ఆయన అన్నారు. సరుకు రవాణా భవిష్యత్తుకు కంటైనరైజేషన్, మల్టీమోడల్ ఇంటిగ్రేషన్ మరియు ఓడరేవులు, రైల్వేలు, రోడ్లు మరియు ఇతర ఏజెన్సీల మధ్య సమన్వయం కేంద్రంగా ఉంటాయని కూడా ఆయన నొక్కి చెప్పారు. ముగింపు ప్రసంగం చేస్తూ, సీఐఐ విశాఖపట్నం జోన్ వైస్ ఛైర్మన్ నిలేష్ అగర్వాల్, రాష్ట్ర ప్రభుత్వం, రైల్వే మంత్రిత్వ శాఖ, పోర్ట్ అథారిటీ మరియు పరిశ్రమల నుండి దృక్కోణాలను ఈ ప్రారంభ సమావేశం ఒకచోట చేర్చిందని, ఏ ఒక్క సంస్థ స్వతంత్రంగా పనిచేయడం ద్వారా సమీకృత లాజిస్టిక్స్ కారిడార్‌ను సృష్టించలేదన్న సందేశాన్ని ఇది పునరుద్ఘాటించిందన్నారు. సమావేశ చర్చల కోసం ఆయన మూడు ప్రాధాన్యతలను గుర్తించారు: అనుసంధానంతో పాటు సమన్వయం ఉండాలి, దార్శనికతను అనుసరించి అమలు జరగాలి మరియు చర్చలు ఆచరణీయమైన సిఫార్సులకు దారితీయాలి. శ్రీనివాస్ నందూరి, సలహాదారు – భద్రతా కార్యకలాపాలు, ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్; ఎ. నరసింహ మూర్తి, ఐపిఎస్, అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ – ట్రాఫిక్, విశాఖపట్నం; సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, ఐఏఎస్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ – నార్త్, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్; ఎన్. బలరామ్, ఐఆర్ఎస్, అదనపు కమిషనర్, సిజిఎస్టి & కస్టమ్స్ కమిషనరేట్, విశాఖపట్నం జోన్; కెప్టెన్ ఎస్. దివాకర్, మేనేజింగ్ డైరెక్టర్ మరియు సిఇఓ, డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా; రాజా శేఖర్, ఐఎఫ్ఎస్, జాయింట్ డెవలప్‌మెంట్ కమిషనర్, విశాఖపట్నం స్పెషల్ ఎకనామిక్ జోన్; ప్రసాద్ జి.ఎ., సిఇఓ – రీజినల్ కార్గో బిజినెస్, జిఎంఆర్ గ్రూప్; రోహిత్ కుమార్, డిజిఎం (టెక్నికల్) మరియు ప్రాజెక్ట్ డైరెక్టర్, పిఐయు – విజయనగరం, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా; జి. శ్రవణ్ కుమార్, కార్యదర్శి, నేషనల్ అసోసియేషన్ ఆఫ్ కంటైనర్ ఫ్రైట్ స్టేషన్స్ మరియు డైరెక్టర్, శ్రవణ్ షిప్పింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్; రాచూరి కనకరావు, హెడ్ – కార్పొరేట్ అఫైర్స్, జెఎస్‌డబ్ల్యూ ఎనర్జీ; అజినోమోటో బయో-ఫార్మా సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సిహెచ్ అర్ ఓ డాక్టర్ పి.ఎస్. టాగోర్; ఆంధ్రప్రదేశ్ టూరిజం & క్రియేటివ్ ఎకానమీ ప్యానెల్ కన్వీనర్ మరియు హాలిడే వరల్డ్ సీఈఓ విజయ్ మోహన్ కూడా సమావేశంలోని సాంకేతిక సెషన్లలో తమ అంతర్దృష్టులను పంచుకున్నారు



# పాడేరు ఆర్టీసీ డిపో మేనేజర్‌గా ఎం.ఎస్.ఎస్. నాయుడు



**పాడేరు , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** పాడేరు ఆర్టీసీ డిపో నూతన డిపో మేనేజర్‌గా ఎం.ఎస్.ఎస్. నాయుడు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిపో అధికారులు, సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం గడివలస గ్రామానికి చెందిన ఎం.ఎస్.ఎస్. నాయుడు గతంలో పలాస ఆర్టీసీ డిపో మేనేజర్‌గా విధులు నిర్వహించారు. అక్కడి నుంచి బదిలీపై పాడేరు ఆర్టీసీ డిపో మేనేజర్‌గా నియమితులై బాధ్యతలు చేపట్టారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నాణ్యమైన రవాణా సేవలు అందించడం తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రయాణికులతో సిబ్బంది మర్యాదపూర్వకంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, వారి సమస్యలను వెంటనే పరిష్కరించేలా కృషి చేయాలని సూచించారు.అదేవిధంగా బస్సుల సమయపాలన, పరిశుభ్రత, భద్రత, సేవల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా ప్రతి ఉద్యోగి సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డి.వి. శ్రీనివాస్, అకౌంట్స్ ఇంచార్జ్ కె. కోటేశ్వరరావుమరియు ఆఫీస్ సిబ్బంది నూతన డిపో మేనేజర్ ఎం.ఎస్.ఎస్. నాయుడికి పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. ఆయన నాయకత్వంలో పాడేరు డిపో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# బండి శ్రీను కు ముజీబ్ ఖాన్ ఆర్థిక సహాయం




**విశాఖపట్నం , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** 39 వార్డు సినియర్ కార్యకర్త బండి శ్రీను యాక్సిడెంట్ తో కొన్ని రోజులుగా ఇంటిలో వున్నారని తెలిసి దక్షిణ నియోజకవర్గ సమన్వయ కర్త వాసుపల్లి గణేష్ కుమార్ ఆదేశాలమేరకు 39వార్డు అధ్యక్షులు ఎండీ ముజీబ్ ఖాన్ ఆధ్వర్యంలో గురువారం 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.

ఈ కార్యక్రమ ంలో దక్షిణ నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు బాబ్జి 39వార్డు యువజన విభాగ అధ్యక్షులు అది 39వార్డు ఉపాధ్యక్షులు తిత్తికృష్ణ 39వార్డు సోషల్ మీడియా అధ్యక్షులు దూడ తాతారావు 39వార్డు ఆర్ ట్ ఐ అధ్యక్షులు చంద్రరావు 39 వార్డు సీనియర్ కార్యకర్త కనక రాజు తదితరులు పాల్గొన్నారు

## ఆగస్టు 12 న కోటఉరట్ల గ్రామం లో 11 మసీదు కమిటీల వార్షిక సమన్వయ సదస్సు



**విశాఖపట్నం /కోటఉరట్ల , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** ప్రతి సంవత్సరం నిర్వహించబడుచున్న 12 గ్రామాల మసీదు కమిటీల వార్షిక సమన్వయ సదస్సును ఆఖరి చార్ షూంబ పురస్కరించుకొని ఈ సంవత్సరం ఆగష్టు 12 తేది న బుధవారం 9 గంటల నుండి, అనకాపల్లి జిల్లా కోటవురట్ల గ్రామం,ముస్లిం కాలని లో మసీదు ఉస్మాన్ ఘని కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించనున్నట్లు కోటఉరట్ల మసీదు కమిటీ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది.

ఈ కార్యక్రమం లో భాగంగా మసీదుల అభివృద్ధి, ఇస్లామీయ విలువల పరిరక్షణ, సోదరభావం మరియు గ్రామాల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేయడం ఈ సదస్సు యొక్క ప్రధాన ఉద్దేశ్యం మని నిర్వాహకులు పేర్కొన్నారు.11 ముస్లిం గ్రామాలకు చెందిన మసీదు కమిటీ సభ్యులందరూ ఈ సమావేశానికి విచ్చేసి, తమ అమూల్యమైన సలహాలు, సూచనలు మరియు అభిప్రాయాలను పంచుకోవలసిందిగా సాదరంగా ఆ కమిటీ ఆహ్వానిస్తు ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

# రోగులకు మెరుగైన వైద్యం అందించండి

### టీడీపీ డివిజన్ నాయకులు పాండురంగ స్వామి



**ముంచంగిపుట్టు , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** ముంచంగిపుట్టు మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో టీడీపీ డివిజన్ నాయకులు మాజీ సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి పలువురు రోగులను పరామర్శించారు. మలేరియాతో బాధపడుతున్న త్రినాథ్ ను పరామర్శించిన అనంతరం పాండురంగ స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో అనారోగ్యంతో వైద్యం చేయించుకుంటున్న రోగులను అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలును కున్నారు అలాగే వర్షాకాలం వల్ల మలేరియా, టైఫాయిడ్ బారిన పడకుండా మంచి నీళ్లు మరిగిన నీటిని మాత్రమే త్రాగాలని అలాగే జలుబు దగ్గు వంటి లక్షణలు ఉంటే తక్షణమే డాక్టర్ లను సంప్రదించాలని అన్నారు డాక్టర్ లను రోగుల పరిస్థితిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వండలబు లక్ష్మణ్, త్రినాథ్ టీడీపీ నాయకులు కర్రా అచ్చిబాబు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలకు శుభవార్త...!!



**ఆనందపురం , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** స్వయం సహాయక సంఘాల (డ్వాక్రా) మహిళలకు ప్రభుత్వం మరో ఊరటనిచ్చే నిర్ణయం తీసుకుంది. గ్రామీణ బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలపై మహిళలపై పడుతున్న అదనపు ఆర్థిక భారాన్ని తగ్గించే దిశగా కీలక నిర్ణయాలను ప్రకటించింది. జూలై నెల నుంచి అమల్లోకి వచ్చేలా గ్రామీణ బ్యాంకు రుణాలపై సేవా రుసుములను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. అదే సమయంలో రూ.5 లక్షలకు పైబడిన రుణాలపై ప్రస్తుతం అమలులో ఉన్న 13 శాతం వడ్డీ రేటును 12 శాతానికి తగ్గించింది. ఈ నిర్ణయం వల్ల వ్యాపారాలు, చిన్నతరహా పరిశ్రమలు, ఉపాధి కల్పన కార్యక్రమాల కోసం రుణాలు తీసుకునే మహిళలకు గణనీయమైన ప్రయోజనం కలగనుంది. వడ్డీ భారం లో తగ్గింపు వల్ల రుణాల చెల్లింపు కూడా సులభతరం అవుతుందని అధికారులు పేర్కొంటున్నారు. డ్వాక్రా మహిళలు గ్రామీణ బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకునే సమయంలో ప్రాసెసింగ్ రుసుము, పత్రాల నిర్వహణ రుసుము తదితర పేర్లతో బ్యాంకులు సుమారు 2.5 శాతం వరకు వసూలు చేస్తున్నాయి. ప్రభుత్వం సేవా రుసుములను రద్దు చేయడంతో ఈ అదనపు భారం నుంచి మహిళలకు ఉపశమనం లభించనుంది. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా చిన్న వ్యాపారాలు, పాడి పరిశ్రమ, పశుపోషణ, కుటీర పరిశ్రమలు, వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఉపాధి పొందుతున్నారు. వీరికి తక్కువ వ్యయంతో రుణాలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో గ్రామీణ ప్రాంత మహిళల ఆర్థిక సాధికారత మరింత బలోపేతం కావడంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతాయని భావిస్తున్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందనే సంకేతంగా ఈ నిర్ణయాన్ని స్వయం సహాయక సంఘాల సభ్యులు స్వాగతిస్తున్నారు.

## టేకు చెట్ల నరికివేత కేసులో నిందితులకు మూడు నెలలు జైలు జరిమానా !

**అనకాపల్లి / చోడవరం , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో సిరసపల్లి సత్యవతికి చెందిన రెవెన్యూ సర్వే నెం. 256 వ్యవసాయ భూమిలో పెంచుకుంటున్న టేకు చెట్లను అదే గ్రామానికి చెందిన సిరిశోళ్ల సోమేష్, సిరిశోళ్ల నర్సినాయుడు లు అక్రమంగా నరికి వేశారని 2019లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులకు మూడు నెలల జైలు జరిమానా విధిస్తూ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు తీర్పు వెలువరించినట్లు చోడవరం పోలీసులు తెలిపారు. అప్పటి దర్యాప్తు అధికారి డి. లక్ష్మీనారాయణ, ఎస్.ఐ. ఆఫ్ పోలీస్, చోడవరం పోలీస్ స్టేషన్, కేసును దర్యాప్తు చేసి నిందితులను అరెస్ట్ చేసి, జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు, చోడవరం న్యాయస్థానంలో చార్జిషీట్ దాఖలు చేశారు. కేసు విచారణ సందర్భంగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ హరిప్రియ వాదనలు విన్న అనంతరం, జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్, నిందితులను దోషులుగా నిర్ధారించి, ప్రతి నిందితునికి 03 (మూడు) నెలల సాధారణ కారాగార శిక్షతో పాటు రూ.5,500/- (రూపాయలు ఐదు వేల ఐదు వందలు మాత్రమే) జరిమానా విధిస్తూ, తీర్పు వెలువరించింది.

## డీఎస్సీ అవకతవకలపై సీబీఐ విచారణ జరపాలి..!

**లోకేష్ రాజీనామా చేయాలి : వైకాపా డిమాండ్**



**ఆనందపురం , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** డీఎస్సీ--2025 ఉపాధ్యాయ నియామకాల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ వాటిపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు భీమిలి నియోజకవర్గ పరిధిలోని వేములవలస జంక్షన్‌లో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద మండల పార్టీ అధ్యక్షుడు బంక సత్యం ఆధ్వర్యంలో గురువారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు నిర్వహిస్తున్న ఏపీ జెన్-జెడ్ వార్ కార్యక్రమంలో భాగంగా ఈ నిరసన కార్యక్రమం జరిగింది. విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), మజ్జి సిరి సహస్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్న శ్రీను మాట్లాడుతూ డీఎస్సీ--2025 నియామక ప్రక్రియలో భారీ స్థాయిలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. డీఎస్సీ నియామకాలలో జరిగిన అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే క్రీడా కోటా కింద జరిగిన నియామకాలపై కూడా పలు అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. టీచర్ అర్హత పరీక్షల్లో అర్హత లేకుండానే కొందరికి నియామకాలు ఎలా జరిగాయో ప్రభుత్వం ప్రజలకు వివరణ ఇవ్వాలని కోరారు. క్రీడా ధ్రువపత్రాల ఆధారంగా శారీరక విద్య పోస్టులకు అవకాశం ఉండవచ్చని, అయితే అదే ధ్రువపత్రాలతో ఇతర సబ్జెక్టు ఉపాధ్యాయ పోస్టులు ఎలా భర్తీ చేశారనే అంశంపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ అభ్యర్థుల భవిష్యత్తుతో చెలగాట మాడే హక్కు ఎవరికీ లేదని, అర్హులైన ప్రతి అభ్యర్థికి న్యాయం జరిగే వరకు పార్టీ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య బద్ధమైన ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతి నిధులు, యువజన, విద్యార్థి, మహిళా విభాగాల నాయకులు, సామాజిక మాధ్యమాల కార్యకర్తలు, నిరుద్యోగ యువత, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలకు దూరమైన పూరి గుడిసె..!

**- తల్లికి వందనం దక్కని అభాగ్య ఆదివాసి కుటుంబం..!**
**- రెండేళ్లుగా ప్రభుత్వ పథకాలకు దూరమైన పేద కుటుంబం**
**- పూరి గుడిసెలో నివసించే కుటుంబాన్ని ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లింపుదారులుగా ఎలా నమోదు చేశారు?**
**- హౌస్ హోల్డింగ్ మ్యాప్‌లో సంబంధంలేని వ్యక్తి పేరు ఎలా చేరింది?**
**- అధికారుల తప్పిదమా..? లేక ప్రశ్నించే వారు లేరనే ధైర్యమా..?**
**- ఆ తప్పిదాన్ని గుర్తించకుండా రెండేళ్లుగా పథకాలు ఎందుకు నిలిపివేశారు?**
**- దీనికి బాధ్యులు ఎవరు?**





**పోలవరం జిల్లా (చింతూరు , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** వాన పడితే ఇంట్లోనే వాన కురుస్తుంది... తల వంచుకుని లోపలికి వెళ్లాల్సిన పూరి గుడిసె... రోజువారీ కూలి పనులతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్న పేద దంపతులు... అలాంటి కుటుంబాన్ని ప్రభుత్వ రికార్డుల్లో మాత్రం "ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లించే కుటుంబం"గా చూపించడం ఇప్పుడు గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. చింతూరు మండలం వీరాపురం గ్రామానికి చెందిన పీసం లక్ష్మి – నాగయ్య దంపతుల ఏకైక కుమార్తె పీసం భవ్య స్థానిక ప్రభుత్వ పాఠశాలలో మూడో తరగతి చదువుతోంది. అదే పాఠశాలలో చదివే ఇతర విద్యార్థులందరికీ "తల్లికి వందనం" పథకం కింద నగదు జమ కాగా, భవ్యకు మాత్రం అందలేదు. దీంతో పాఠశాల ఉపాధ్యాయులను తల్లి లక్ష్మి ప్రశ్నించగా, "మీ వివరాలు సచివాలయంలో పరిశీలించాలి" అని సూచించారు. అనంతరం వారం రోజుల పాటు సచివాలయం చుట్టూ తిరిగిన ఆమెకు డిజిటల్ అసిస్టెంట్ చెప్పిన సమాధానం విని షాక్‌కు గురైంది. "మీ కుటుంబంలో ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లించే వ్యక్తి ఉన్నందున ప్రభుత్వ పథకాలు నిలిచిపోయాయి" అని అధికారులు చెప్పడంతో ఆమె కన్నీటి పర్యంతమైంది. అయితే వాస్తవ పరిస్థితి మాత్రం పూర్తిగా భిన్నంగా ఉంది. ఆ కుటుంబానికి సొంతంగా పూరి గుడిసె తప్ప మరేదీ లేదు. రోజువారీ కూలి పనులతో జీవనం సాగిస్తున్న వీరికి ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లించే స్థోమత ఎక్కడిదని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ఆ తల్లి మా కుటుంబంలో ఎవరు చదువుకున్న వారే లేరు అని గట్టిగా సచివాలయం సిబ్బందిని ప్రశ్నించగా వారు క్షుణ్ణంగా పరిశీలించి అధికారిక వెబ్‌సైట్‌లోని హౌస్ హోల్డింగ్ మ్యాప్లో "రాజ్‌కుమార్" అనే పేరును వెల్లడించారు . ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఆ వ్యక్తి గ్రామంలోనే లేడని, అతనికి సంబంధించిన పూర్తి వివరాలు అధికారులను అడగగా వారి వద్ద కూడా ఇంటి పేరు కానీ ఆధార్ కార్డ్ వివరాలు కూడా అందుబాటులో లేవని అధికారులు చెప్పటం ఒకింత ఆశ్చర్యాన్ని కలిగించింది. అయినప్పటికీ ఆ పేరునే ఆధారంగా తీసుకుని పేద కుటుంబాన్ని ప్రభుత్వ పథకాల నుంచి దూరం చేయడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు మండిపడుతున్నారు. గత రెండు సంవత్సరాలుగా ఈ కుటుంబానికి తల్లికి వందనం ,రైతు భరోసా వంటి ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా అందకుండా పోయాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, గత రెండు రోజులుగా చిన్నారి భవ్య అనారోగ్యంతో ఆస్పత్రుల చుట్టూ తిరుగుతోంది. చేతిలో డబ్బులు లేక, పాపను చికిత్స చేయించేందుకు కుటుంబం తీవ్ర ఇబ్బందులు పడుతోంది. మంచంపై అనారోగ్యంతో ఉన్న చిన్నారిని చూస్తే ఎవరికైనా కంటతడి పెట్టే పరిస్థితి ఉందని గ్రామస్థులు చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, హౌస్ హోల్డింగ్ మ్యాప్‌లో నమోదైన తప్పును సరిచేసి, సంబంధంలేని వ్యక్తి పేరును తొలగించి, పీసం భవ్య కుటుంబానికి "తల్లికి వందనం"తో పాటు అర్హత ఉన్న అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

## బాజపాలో బారీగా చేరికలు - కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేఎన్ఆర్

**అగనంపూడి , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** అగనంపూడి మండల కార్యవర్గం సమావేశం మండల అధ్యక్షులు కోసూరు త్రినాథ్ అధ్యక్షతన అగనంపూడి కూడలి బాజపా కార్యాలయంలో జరిగింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర మీడియా పేనలిస్ట్ గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేఎన్ఆర్ మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం ప్రతి నెల మొదటి వారంలో మండల కమిటీ సమావేశం నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో స్థానికుల సమస్యలను జనతా వారధి ద్వారా స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అధికారుల దృష్టికి



తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. పార్టీలో నూతనంగా చేరిన కృష్ణంరాజు,విజయ్,వరప్రసాద్ లకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రవీంద్ర, శ్రీధరు ఈశ్వరరావు,కుమారి,సత్యారావు,రాజు,శంకరరావు, పూర్ణచంద్రరావు,తాతారావు,సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి - సంక్షేమనికి చిరునామా కూటమి ప్రభుత్వం : సన్యాసమ్మ సంధ్య



**ముంచంగిపుట్టు , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రినారా లోకేష్ , అరకు నియోజకవర్గం ఇంచార్జ్ ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర , ఆదేశాల మేరకు, గురువారం అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండలం బూసిపుట్టు, కుమాడ పంచాయతీ పలు గ్రామాలలో పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో ముంచంగిపుట్టు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ పాల్గొని కూటమి ప్రభుత్వం చేసిన రెండేళ్ల అభివృద్ధి సంక్షేమ కరపత్రాలను పంపిణీచేసి, ప్రతి గడపకూ తిరిగి స్థానిక ప్రజలకు వివరించారు.ఈ పర్యటనలో భాగంగా ప్రతి ఇంటిని ఆప్యాయంగా పలకరిస్తూ, గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, మరియు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం నుంచి ఏ ఇంటికి ఎలాంటి లబ్ధి చేకూరిందో కరపత్రాల ద్వారా తెలియజేశారు. ఈసందర్భంగా ప్రజలను నేరుగా కలుసుకుని వారి స్థానిక సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞతులు, సూచనలను నోట్ చేసుకుని, వాటిని ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరించేలా కృషి చేస్తానని తెలిపారు, క్షేత్రస్థాయిలో ప్రజల నుండి ప్రభుత్వం పట్ల వ్యక్త మవుతున్న ఆదరణ, నమ్మకం ఈ కార్యక్రమ విజయా నికి నిదర్శనంగా నిలిచి ఒదనీ ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల ఆర్గనైజేషన్ సెక్రటరీ కిరసాని లొకిరం, పనసపుట్ పుట్ పంచాయతీ జి గంగాధర్, సోషల్ మీడియా కన్వీనర్ చెట్టి నవీన్ కుమార్, గణేష్, పాంగి సురేష్, హరీష్, టిడిపి మండల సెక్రెటరీ వంతల గణపతి,బూత్ ఇంచార్జ్ బుటరీ బాలరాజు, కంచం మిన్నరావు సోషల్ మీడియా యూట్యూబర్ కుంద్రియ సాధురం,వంతల ఆనంద్ రావు,ఎం యోగి, బాల కృష్ణ ,సింహాచలం పాల్గొన్నారు.

# వాన వాన వెల్లువాయే...!!

### విశాఖను ముంచెత్తిన వాన..జనజీవనం అస్తవ్యస్తం



**ఆనందపురం , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** విశాఖ నగరంలో గురువారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో ప్రారంభమైన భారీ వర్షం రాత్రి ఎనిమిది గంటల వరకు ఎడతెరిపి లేకుండా కురిసింది. దీంతో విశాఖ నగరంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. రహదారులపై భారీగా వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహన దారులు, ఉద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కార్యాలయాలు, విద్యాసంస్థల నుంచి ఇళ్లకు వెళ్లే సమయంలో ట్రాఫిక్ స్తంభించి పలుచోట్ల వాహనాలు నెమ్మదిగా కదిలాయి. భారీ వర్షంతో ఫుట్‌పాత్‌లపై వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారుల పరిస్థితి దయనీయంగా మారింది. వర్షం కారణంగా వ్యాపారం నిలిచిపోవడంతో రోజువారీ ఆదాయం కోల్పోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షపు నీరు సక్రమంగా వెళ్లకపోవడంతో నాళాలు పొంగిపొర్లాయి. కొన్ని చోట్ల డ్రైనేజీ వ్యర్థజలం రహదారులపైకి రావడంతో దుర్వాసన వెదజల్లింది. దీంతో స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. పాదచారులు మురుగు నీటిలోనే ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. వర్షం కారణంగా పలు లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చాలని, మూసుకుపోయిన నాళాలను వెంటనే శుభ్రం చేయాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

## పోక్సో కేసులో నిందితుడికి 20 సం.ల కఠిన కారాగార శిక్ష

**విశాఖపట్నం , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** మైనర్ బాలికను బలవంతముగా లాక్కొని వెళ్లి లైంగిక దాడికి పాల్పడిన కేసులో విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది, నిందితుడి కే.కృష్ణ కుమార్ కు (20) కు కఠిన కారాగార శిక్ష మరియు రూ.25000/- జరిమానా చెల్లించాలని, అందులో 20,000/- బాధితురాలికి అందజేయాలనీ, ప్రభుత్వం నష్ట పరిహారంగా 1,00,000/- బాధితురాలికి అందజేయాలనీ న్యాయస్థానం తీర్పునిచ్చింది. 2024 లో గాజువాక పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన ఘటనలో మైనర్ బాలిక తల్లి 07/05/2024 న ఇచ్చిన ఫిర్యాదులో తమకు ముగ్గురు కుమార్తెలు కాగా ఇద్దరికీ పెళ్లిళ్లు అయినవనీ, చివరి కుమార్తె మరియు బాధితురాలు(10) 05 వ తరగతి చదువుతున్నదనీ, నిందితుడు కే.కృష్ణ కుమార్ ( 22) తమ పెద్ద అల్లుడు కాగా, 20/04/2024 న నేను నా చిన్న కుమార్తె తో వారి ఇంటికి వెళ్లడం జరిగిందనీ, అనంతరం నా చిన్న కూతురును ఇంటి బయట అరుగు పై ఉంచి, సాయంత్రం 06:30 సమయంలో నేనూ, నా పెద్ద కూతురు మార్కెట్ వెళ్లగా, నిందితుడైన తమ అల్లుడు తమ చివరి కుమార్తె మరియు బాధితురాలును బలవంతంగా లోపలకు తీసుకు వెళ్లి, లైంగిక దాడికి పాల్పడ్డాడు, ఎవరికీ చెప్పొద్దని బెదిరించాడు, తిరిగి తమ ఇంటికి వెళ్లగా బాధితురాలికి రక్త స్రావం అవుతుండడంతో పలు ఆసుపత్రిలలో చూపి, చివరగా ఒక ప్రముఖ ఆసుపత్రికి తీసుకువెళ్లగా, వైద్యులు పరీక్షించి మల ద్వారం గుండా లైంగిక దాడికి గురైందని తెలుపగా, బాధితురాలిని గట్టిగా అడుగగా, ఫలానా రోజున తన బావ అయిన కే.కృష్ణ కుమార్ తనపై లైంగిక దాడికి పాల్పడి, బెదిరించాడు అని తెలిపింది. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేయడం జరిగిందనీ.అనంతరం కేసు మహిళా పోలీసు స్టేషన్ తరలించి విచారణ చేయడం జరిగిందన్నారు. గురువారం ఈ కేసులో విశాఖపట్నం స్పెషల్ పోక్సో కోర్టు గాజువాక పోలీస్ స్టేషన్ పోక్సో చట్టం నందు విచారణ ముగిసిన తర్వాత నిందితుడు కోరిబిల్లి కృష్ణ కుమార్(22 ) లకు 20సం.ల కఠిన కారాగార శిక్ష మరియు రూ.25000/- జరిమానా చెల్లించాలని, అందులో 20,000/- బాధితురాలికి అందజేయాలనీ, ప్రభుత్వం నష్ట పరిహారంగా 1,00,000/- బాధితురాలికి అందజేయాలనీ తీర్పు వెల్లడించారు.

# కూటమి పాలనలోనే సంక్షేమ కార్యక్రమాలు

### టీడీపీ డివిజన్ నాయకుడు పాండురంగ స్వామి



**ముంచంగిపుట్టు , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** ముంచంగిపుట్టు మండలం దారెలా పంచాయతీ పరిధిలో గల మాలిపుట్ గ్రామంలో కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల అభివృద్ధి సంక్షేమం పై ఇంటింటికి కూటమి ప్రభుత్వం ప్రచారంలో భాగంగా టీడీపీ డివిజన్ నాయకుడు మాజీ సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ డివిజన్ నాయకులు మాజీ సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిని, సంక్షేమాన్ని రెండిటిని సమానంగా నడిపిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ , విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పయనింపచేస్తూనే మరో ప్రక్క సంక్షేమ పథకాలని చక్కగా అందిస్తున్నా రని ,గత వైసిపి ప్రభుత్వంలో జరిగిన నష్టాన్ని పూడుస్తూ మన బిడ్డలకు మంచి భవిష్యత్తును అందించే దిశగా అడుగులు వేస్తున్నారని మంచి ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వమే నన్నారు.కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలోని ప్రజలం దరూ సుఖసం తోషాల తో ఉన్నారని, ఎక్కడ కూడా విద్వాంశం మరియు దౌర్జన్యం అనే మాటే లేదని, ప్రజల సంక్షేమం మరియు రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ సర్పంచ్ మధు, గోపాల్, సహదేవ్, త్రినాధ్, టీడీపీ నాయకుడు కర్జా అచ్చిబాబు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేడు రణస్థలం మండలం వెల్పురాయి గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పర్యటన

### రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన

**రణస్థలం, కోటబొమ్మాళి , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు శుక్రవారం సాయంత్రం 4 గంటలకు రణస్థలం మండలం వెల్పురాయి రైతు సేవా కేంద్రం (ఆర్‌ఎస్‌కే)లో నిర్వహించే ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో పాల్గొంటారు.ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా చేపట్టాల్సిన ప్రత్యామ్నాయ పంటల సాగు అంశాలపై వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి రైతులకు అవగాహన కల్పించి, పలు సూచనలు అందించనున్నారు.

# ఏసిబి వలలో లంచగొండి తిమింగలం

- 5 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ గనుల సర్వేయర్
- గతంలోనూ ఏసీబీకి పట్టుబడి సస్పెన్షన్ ఎదుర్కొన్న అధికారి



**అనకాపల్లి , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి గనులు, భూగర్భ శాఖలో పనిచేస్తున్న సర్వేయర్ దాడల మురళీకృష్ణ అంబేద్కర్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారుల వలలో చిక్కాడు. అధికారిక విధులు నిర్వహించేందుకు భారీ మొత్తంలో లంచం డిమాండ్ చేసి, అందులో భాగంగా రూ.5 లక్షలు స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని కేసు నమోదు చేశారు. తుమ్మపాల గ్రామానికి చెందిన ఎస్. సునీల్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విశాఖపట్నం రేంజ్ ఏసీబీ అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఫిర్యాదుదారుడి దరఖాస్తును పరిశీలించడం, అనకాపల్లి మండలం ఊడేరు గ్రామంలోని రెండు హెక్టార్ల భూమికి సర్వే నిర్వహించడం, లీజు మంజూరుకు సంబంధించిన అధికారిక ప్రక్రియ పూర్తి చేయడం కోసం మొత్తం రూ.15 లక్షలు లంచంగా డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ముందస్తు ప్రణాళిక ప్రకారం గురువారం ఉదయం అనకాపల్లిలోని గనులు, భూగర్భ శాఖ కార్యాలయం వెనుక ఖాళీ స్థలంలో ఏసీబీ అధికారులు ట్రాప్ నిర్వహించారు. ఫిర్యాదుదారుడి నుంచి రూ.5 లక్షలు స్వీకరిస్తుండగా సర్వేయర్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకుని, లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై అవినీతి నిరోధక చట్టం--1988 (2018 సవరణల ప్రకారం) సెక్షన్--7 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. అధికారుల వివరాల ప్రకారం దాడల మురళీకృష్ణ అంబేద్కర్ 2008లో సర్వేయర్‌గా నియమితులయ్యారు. టెక్కలి, విశాఖపట్నం, ఏలూరు, పాడేరు తదితర ప్రాంతాల్లో పనిచేసిన ఆయన ప్రస్తుతం 2025 జూలై నుంచి అనకాపల్లిలో విధులు నిర్వర్తిస్తున్నారు. గతంలో 2018లో రూ.50 వేల లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో చిక్కిన కేసు ప్రస్తుతం కోర్టులో విచారణలో ఉంది. అలాగే 2021లో విధి నిర్వహణలో నిర్లక్ష్యానికి సస్పెండ్ కాగా, 2023లో తిరిగి విధుల్లో చేరినట్లు అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతి గురించి సమాచారం తెలిసిన వారు టోల్‌ఫ్రీ 1064, మొబైల్ 9440440057, లేదా complaints-acb@ap.gov.in ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఏసీబీ అధికారులు తెలిపారు.

# ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమ నిర్వహణలో వేగం పెంచుదాం

## అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ సియ్యారి దొన్ను దొర



**ముంచంగిపుట్టు , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** రెండేళ్ల కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు వివరించే కార్యక్రమాల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ , రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఇచ్చిన ఆదేశాల మేరకు ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహణలో వేగం పెంచాలని ఆ పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం ప్రాంతీయ జోన్ చైర్మన్ డా. సియ్యారి దొన్ను దొర పేర్కొన్నారు. దీనికి సంబంధించి గురువారం ముంచంగిపుట్టు, పెదబయలు మండల కేంద్రాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అరకు అసెంబ్లీ పరిశీలకులు బుద్ధ నాగ జగదీష్ , దొన్ను దొర ఈ సమావేశంలో నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. రెండేళ్ల కాలంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎంతో మేలు చేసిందని ఏ ప్రభుత్వమూ చేయనంతగా అభివృద్ధి సంక్షేమ, పథకాలు అందించిందని ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తే అటు పార్టీకి ఇటు నాయకులకు మంచి మైలేజ్ ఇచ్చే అవకాశం ఉందన్నారు. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని ఈ ఎన్నికల్లో గెలిచేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. స్థానిక ఎన్నికల్లో ప్రతి స్థానం నుంచి టీడీపీ చేయాలన్న ఆలోచన చేస్తున్నప్పుడు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం విజయవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి ఇన్చార్జిలు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం మరింత వేగం పెంచేందుకు గానూ, విజయవంతం చేసేందుకు గాను బూత్ లు వారీగా ప్రత్యేకంగా పార్టీ ఇన్చార్జి నియమిస్తుందని దొన్ను దొర పేర్కొన్నారు. ఇన్చార్జిలో నిరంతరం ఈ కార్యక్రమాల్ని పర్యవేక్షిస్తారు అన్నారు. ఈ కార్యక్రమం మరింత విజయవంతం అయ్యేలా ఇన్చార్జిలను పార్టీ కోఆర్డినేట్ చేస్తుందని తెలిపారు. పార్టీ ఇచ్చిన ఏ కార్యక్రమం అయినా సరే విజయవంతం చేసేలా శ్రేణులంతా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

# బస్టాప్‌ల్లో ఆగని బస్సులు..ప్రయాణికుల ఇక్కట్లు



**ఆనందపురం , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** ఆనందపురం మండలంలోని బోయపాలెం--ఆనందపురం ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సులు బస్టాప్‌ల వద్ద ఆగడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విశాఖపట్నం, మద్దిలపాలెం, గాజువాక, మధురవాడ డిపోలతో పాటు విజయనగరం, శ్రీకాకుళం డిపోల నుంచి నిత్యం ఈ మార్గంలో అనేక బస్సులు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ, ముఖ్యంగా 111, 211 నంబర్ల బస్సులు బస్టాప్‌ల వద్ద వేచి ఉన్న ప్రయాణికులను ఎక్కించకుండా వెళ్లిపోతున్నాయని ఆరోపిస్తున్నారు. దీంతో మహిళలు, వృద్ధులు, కళాశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేస్తున్నప్పటికీ, బస్సులు స్టాప్‌ల వద్ద ఆగకపోవడంతో ఆ పథకం పూర్తి స్థాయిలో ప్రయోజనం చేకూరడం లేదని వాపోతున్నారు. ఈ సమస్య తరచూ పునరావృతమవుతోందని, సంబంధిత డిపో మేనేజర్లు, ఆర్టీసీ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి అన్ని బస్టాప్‌లలో బస్సులు తప్పనిసరిగా ఆగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రవాణా అందేలా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**పత్రికా పరంగా సూచన:**

ఈ వార్తలో మీరు 111, 211 బస్సులు ఏ రూట్‌కు చెందినవి (ఉదా: విశాఖ--విజయనగరం లేదా విశాఖ--శ్రీకాకుళం), అలాగే ఏయే బస్టాప్‌ల వద్ద ఆగడం లేదో (బోయపాలెం, ఆనందపురం, గంభీరం మొదలైనవి). దీనిపై ఆర్టీసీ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# వీరభద్రపేట గిరిజన గ్రామంలో విద్యుత్ పునరుద్ధరణ..అధికారులకు, సిపిఎం నాయకులకు కృతజ్ఞతలు



**దేవరాపల్లి , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** దేవరాపల్లి మండలం చింతలపూడి గ్రామపంచాయతీ పరిధిలోని వీరభద్రపేట గ్రామంలో 24 ఆదివాసీ గిరిజన కుటుంబాలు విద్యుత్ లేక 15 రోజులుగా చీకట్లో ఇబ్బందులు పడుతున్నారని పత్రికల్లో వార్తలు రావడంతో విద్యుత్ అధికారులు స్పందించారు. ఈ విషయంపై వీరభద్రపేట గ్రామస్తులు సోమవారం దేవరాపల్లి ఎలక్ట్రికల్ ఏఈకి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. విచారణలో వీరభద్రపేటలోని 5 కనెక్షన్లు దేవరాపల్లి సెక్షన్ పరిధిలోనివని, మిగిలినవి అనంతగిరి సెక్షన్ పరిధిలోనివని తేలింది. దేవరాపల్లి సెక్షన్‌కు చెందిన 15 స్పాన్ల కేబుల్ కాలిపోవడంతో సరఫరా నిలిచిపోయింది. ఫిర్యాదు అందిన వెంటనే అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకున్నారు. మరుసటి రోజు కాలిపోయిన కేబుల్‌ను మార్చి, బుధవారం నాటికి దేవరాపల్లి సెక్షన్ పరిధిలోని 5 కుటుంబాలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి. వెంకన్న గ్రామాన్ని సందర్శించి గిరిజనులతో మాట్లాడారు. రైవాడ రిజర్వాయర్ పైభాగాన, కొండలకు దగ్గరగా ఉండటంతో అడవి జంతువులు, పాముల భయంతో గిరిజన కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ వైర్లను పునరుద్ధరించి గిరిజనులకు వెలుగునిచ్చిన విద్యుత్ అధికారులకు డి. వెంకన్న మరియు గ్రామ గిరిజనులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## విధి నిర్వహణలో ఉన్న రెవెన్యూ అధికారిపై దాడి

**మల్కాపురం , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధి ములగాడా మండల తహాశీల్దార్ కార్యాలయంలో ఘటన పోలీసులకు పిర్యాదు చేసిన విలేజ్ రెవెన్యూ అధికారి బి ఆర్ పి వి సత్యనారాయణ విఆర్వో పిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన మల్కాపురం పోలీసులు దాడికి పాల్పడిన నలుగురు వ్యక్తులపై కేసు నమోదు..దాడికి పాల్పడిన వ్యక్తులు సువ్వరి సురేష్,కర్రీ సురేష్,సింగంపల్లి సాయి,దినేష్ గా గుర్తింపు

## 3 లక్షల విలువైన డిఫెన్స్ మద్యం, కారు సీజ్

### నిందితుడి కోసం గాలింపు: ఎక్సైజ్ సీఐ సునీల్ కుమార్

**నర్సీపట్నం , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని జోగినాధునిపాలెం సమీపంలో గురువారం నిర్వహించిన తనిఖీల్లో రూ.3 లక్షల విలువైన డిఫెన్స్ మద్యంతో పాటు దానిని తరలిస్తున్న కారును స్వాధీనం చేసుకున్నట్లు నర్సీపట్నం ఎక్సైజ్ సర్కిల్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. విలేకరుల సమావేశంలో ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం.. మాకవరపాలెం మండలం వజ్రగడ గ్రామానికి చెందిన అప్పలనాయుడు కారులో డిఫెన్స్ మద్యం తరలిస్తుండగా ఎక్సైజ్ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఎక్సైజ్ అధికారులను గమనించిన అప్పలనాయుడు అక్కడి నుంచి పరారయ్యాడని అయితే కారు డ్రైవర్ జెర్రిపోతుల గోవిందరావును అదుపులోకి తీసుకున్నారు. కారులో 8 రకాల బ్రాండ్లకు చెందిన మొత్తం 44 డిఫెన్స్ మద్యం బాటిళ్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న నిందితుడు అప్పలనాయుడు కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని సీఐ సునీల్ కుమార్ తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఈశ్వరరావు, నర్సీపట్నం ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దళితుల సమస్యలపై విశాఖ ఆర్డీఓకు వినతిపత్రం అందజేసిన డీవీఎంసీ సభ్యులు ఎండి రాజ్



**విశాఖపట్నం , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** దళితులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ డిస్ట్రిక్ట్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ (డీవీఎంసీ) సభ్యులు ఎండి రాజ్, కమిటీ సభ్యులతో కలిసి గురువారం విశాఖపట్నం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీఓ) ఎస్. దిలీప్ చక్రవర్తిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత వర్గాలు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో చోటుచేసుకుంటున్న జాప్యాలు, దళితుల రక్షణకు అవసరమైన చర్యలు, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఉన్న లోపాలను ఆర్డీఓ దృష్టికి తీసుకువెళ్లారు. ప్రజలకు అందాల్సిన సంక్షేమ ఫలాలు సకాలంలో చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఆర్డీఓ ఎస్. దిలీప్ చక్రవర్తి సమస్యలపై సమగ్రంగా పరిశీలన చేపట్టి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి వీలైనంత త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సానుకూలంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీవీఎంసీ ప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఐ మహిళను వేధించిన

# మంత్రిని తక్షణం బర్తరఫ్ చేయాలి

### చాట్‌లు, ఫోటోల ఆధారంగా ఫోరెన్సిక్ విచారణ జరిపించాలి : ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి

**విశాఖపట్నం , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** ఎన్ఆర్ఐ తెలుగు మహిళను వేధించిన మంత్రిని వెంటనే బర్తరఫ్ చేసి, చాట్‌లు, ఫోటోలు తదితర ఆధారాలపై ఫోరెన్సిక్ విచారణ జరిపించాలని వైఎస్సార్సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి డిమాండ్ చేశారు. విశాఖలోని పార్టీ సిటీ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 27 నెలలు గడిచినా రాష్ట్రంలో మహిళలకు భద్రత కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలపై ఏ రకమైన వేధింపులు, అఘాయిత్యాలు జరిగినా అందులో కూటమి ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలే ఉంటున్నారని మండిపడ్డారు. ఈ వేధింపుల సంస్కృతిని రాష్ట్రానికే పరిమితం చేయకుండా విదేశాలకు విస్తరింపజేశారని ధ్వజమెత్తారు. వెన్నుపోటు తెలుగుదేశం పార్టీకి చెందిన ఓ మంత్రి అమెరికాలోని డల్లాస్‌లో ఎన్ఆర్ఐ తెలుగు మహిళను వేధించారని సోషల్ మీడియాలో ఆరోపణలు వచ్చినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సేవా కార్యక్రమాలకు సంబంధించిన అపాయింట్‌మెంట్ కోరిన మహిళను ఒంటరిగా కలవాలని మంత్రి కోరడం, అనుచితంగా ఫోటోలు పంపి వేధించిన విషయం తెలిసి కూడా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. బాధితురాలు నారా లోకేష్‌ను ట్యాగ్ చేస్తూ సోషల్ మీడియాలో ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. బాధితురాలు చేసిన అన్ని ఆరోపణలపై కేసు నమోదు చేసి, నిజానిజాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు. ఈ దారుణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్,



డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే హోంమంత్రి అనితతో పాటు మహిళా మంత్రులు కూడా ఈ అంశంపై తమ వైఖరిని వెల్లడించాలని వరుదు కళ్యాణి కోరారు. చంద్రబాబుకి మహిళల రక్షణ పట్టడం లేదు ఈ కూటమి పాలనలో అడుగుకొక కీచకుడు, గజానికొక దుశ్శాసనుడు తయారయ్యారు. రాష్ట్రంలో రోజూ సగటున నలుగురు మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరుగుతుంటే, 70 మందిపై భౌతిక దాడులు జరుగుతున్నాయి. అయినా 40 ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబుకు మహిళల రక్షణ పట్టడం లేదు. టీడీపీ నాయకులు, ఎమ్మెల్యేలపై గతంలో మహిళల వేధింపుల ఆరోపణలు వచ్చిన సందర్భాల్లో కూడా ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరుగుతున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది.డల్లాస్‌లో ఎన్ఆర్ఐ మహిళపై మంత్రి వేధింపులు అమెరికాలోని డల్లాస్‌లో ఒక టీడీపీ మంత్రి, 'ప్యూర్ సర్వీస్ ఆర్గనైజేషన్' ఫౌండర్, ఎన్ఆర్ఐ అయిన డాక్టర్ తాళ్లూరి శైలా అనే మహిళను తీవ్రంగా వేధించారు. సేవా కార్యక్రమాల నిమిత్తం అపాయింట్‌మెంట్ అడిగితే, ఒంటరిగా కాఫీ షాప్‌కి రమ్మని సదరు మంత్రి ఆమెపై ఒత్తిడి తెచ్చారు. తన అసభ్యకరమైన ఫోటోలను సైతం ఆమెకు పంపారు. మంత్రి బారి నుంచి తప్పించుకోవడానికి ఆ మహిళ ఎప్పుడో చనిపోయిన తన పెదనాన్న పేరును వాడుకోవాల్సి రావడం అత్యంత దారుణం. ఫిర్యాదు చేసిన ఎన్ఆర్ఐ మహిళపై సోషల్ మీడియాలో ట్రోలింగ్, వేధింపులు జరుగుతున్నాయి. బాధితురాలికి రక్షణ కల్పించి, ఆరోపణలు ఎదుర్కొంటున్న మంత్రిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలి. లోకేష్, చంద్రబాబుల మౌనం బాధితురాలు నేరుగా మంత్రి వేధింపుల గురించి, ఆధారాలతో సహా సోషల్ మీడియాలో ఎక్స్ అకౌంట్ వేదికగా నారా లోకేష్‌కు ఫిర్యాదు చేసినా.., సీఎం, డిప్యూటీ సీఎంలను ట్యాగ్ చేసినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందనా లేదు. తప్పు చేసిన మంత్రిని వెనకేసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. . బాధితురాలికి అండగా నిలవాల్సింది పోయి, టీడీపీ సోషల్ మీడియా సైకోలు ఆమెపైనే ఎదురుదాడి చేస్తూ పోస్టులు పెట్టడం అత్యంత హేయమైన చర్య. ఈ ఘటనతో టీడీపీ అంటే 'తెలుగుదేశం పార్టీ' కాదు 'తెలుగు దుశ్శాసనుల పార్టీ' అని మరోసారి రుజువైంది. మహిళా మంత్రులు, పవన్ కళ్యాణ్ ఏం చేస్తున్నారు? మహిళలపై చెయ్యి వేస్తే తాటతీస్తానని గతంలో ప్రగల్భాలు పలికిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎందుకు స్పందించడం లేదు? మహిళా హోంమంత్రి అనిత, మంత్రులు సవిత, సంధ్యారాణి తమ పక్కనే క్యాబినెట్‌లో కూర్చుంటున్న ఆ కీచక మంత్రిని మెడపట్టి బయటకు గెంటేసే ధైర్యం చేయగలరా? గత ఘటనలపై చర్యలు శూన్యం గతంలో వెన్నుపోటు కూటమి ఎమ్మెల్యేలు అరవ శ్రీధర్, కోనేటి ఆదిమూలం, నజీర్, అలాగే టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, మంత్రి సంధ్యారాణి పీఏ.. ఇలా అనేకమంది నేతలు మహి ళలపై లైంగిక వేధింపులకు పాల్పడినా ప్రభుత్వం ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదు. అందుకే ఈరోజు ఏకంగా ఒక మంత్రి ఇంతలా బరితెగిం చారు. గుంటూరులో మా పార్టీ ఎమ్మెల్యేపై అక్రమ కేసు పెట్టేందుకు సొంత భార్య నైటీనే చించేసిన దిగజారుడు చరిత్ర టీడీపీ నాయకులదని వరుదు కళ్యాణి మండిపడ్డారు.

## విశాఖలో మెగా జాబ్ మేళా నేడు..నేరుగా ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాల ఎంపిక


**విశాఖపట్నం , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నం జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా పరిపాలన యంత్రాంగం, జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం సంయుక్తంగా మెగా ఉపాధి మేళాను నిర్వహిస్తున్నాయి. నేషనల్ కెరీర్ సర్వీస్ (చీజా) సహకారంతో ఈ నెల 7వ తేదీ (శుక్రవారం) ఉదయం 10 గంటలకు కంచరపాలెంలోని బాలికల ఐటీఐ క్యాంపస్‌లో ఉన్న జిల్లా ఉపాధి కల్పన కార్యాలయ సముదాయంలో ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ మెగా జాబ్ మేళాలో దేశీయ, రాష్ట్రస్థాయి ప్రముఖ ప్రైవేట్ సంస్థలు పాల్గొని అర్హులైన అభ్యర్థులకు నేరుగా ఇంటర్వ్యూలు నిర్వహించనున్నాయి. విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా అభ్యర్థులను వివిధ ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నారు. సొంత జిల్లాలోనే ఉపాధి పొందాలనుకునే నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.ఈ జాబ్ మేళా గురించి మరిన్ని సందేహాలు ఉంటే 916088 8066 నంబరును సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు. ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్లు, బయోడేటా, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, ఆధార్ కార్డు తదితర అవసరమైన పత్రాలతో హాజరుకావాలని తెలిపారు. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు విస్తరించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ మెగా ఉపాధి మేళా ఉద్యోగార్థులకు మంచి వేదికగా నిలుస్తుందని జిల్లా అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# అక్రమ భూములపై కఠిన చర్యలు తప్పవు

## రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు రావాడ సీతారాం



**పెందుర్తి , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు రావాడ సీతారాం గురువారం పెందుర్తి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌తో పాటు రెవెన్యూ శాఖ అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు పూలమాలలతో ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడిని మనం రీజినల్ చీఫ్ బ్యూరో నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ వైస్ చైర్మన్ ఎం.వి.ఎస్.జి. తిలక్, స్టై న్యూస్ ప్రతినిధి పవన్, దళిత వాయిస్ ప్రతినిధి దివాకర్, మనం స్టాఫ్ రిపోర్టర్ టి. శ్రీనివాస్ ఈరోజు ప్రతినిధి కిషోర్ పట్నాయక్ ఇన్నర్ వ్యూ ఎడిటర్ ఎం. డి రాజు పలువురు జర్నలిస్ట్ లు శాలువాతో సత్కరించారు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు రావాడ సీతారాం అక్రమ ఆక్రమణలకు గురైన భూములను ప్రత్యక్షంగా పరిశీలించి, బాధిత ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారించి, చట్టబద్ధంగా పరిష్కరించాలని రెవెన్యూ శాఖ అధికారులతో పాటు పోలీసు శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ భూములు లేదా ఎస్సీ వర్గాలకు చెందిన భూములు అక్రమ ఆక్రమణలకు గురైతే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఆక్రమణదారులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల హక్కులను పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత అని, భూ వివాదాల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. స్థానిక ప్రజలు తమ సమస్యలను నేరుగా రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడి దృష్టికి తీసుకురావడంతో వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు.



# సింహాచలంలో శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి





**సింహాచలం , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి నేడు సింహాచల శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి కె. తిరుమలేశ్వరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ స్వామివారి మహిమాన్వితమైన కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. తదుపరి శ్రీ స్వామివారిని దర్శించుకుని దర్శనానంతరం ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం అందజేయగా, ఆలయ అధికారులు శేషవస్త్రంతో సత్కరించి, శ్రీ స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అలాగే శ్రీ స్వామివారి చిత్రపటాన్ని జ్ఞాపికగా బహూకరించి సత్కరించారు.

# విజ్ఞాన్ దువ్వాడలో సైబర్ సెక్యూరిటీ విద్యార్థులకు ఆలుమ్నీ ఇంటరాక్షన్ సెషన్

**విశాఖపట్నం , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** దువ్వాడలోని విజ్ఞాన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఆటానమస్) కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సైబర్ సెక్యూరిటీ) విభాగం ఆధ్వర్యంలో విద్యార్థుల్లో పరిశ్రమ అవసరాలపై అవగాహన పెంపొందించేందుకు ఆలుమ్నీ ఇంటరాక్షన్ సెషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విభాగం పూర్వ విద్యార్థిని, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (ఎజూ) లో సిస్టమ్స్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న కుమారి వేలువర్తి వెంకట అనురాధ ముఖ్య అతిథిగా హాజరై తన వృత్తిపరమైన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆమె పరిశ్రమలో ప్రస్తుతం ఉన్న అవకాశాలు, క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లకు సిద్ధమయ్యే విధానం, సాంకేతిక నైపుణ్యాల పెంపు, సమర్థవంతమైన రెజ్యూమే తయారీ, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఇంటర్వ్యూ పద్ధతులు, వృత్తిపరమైన ప్రవర్తన వంటి అంశాలపై విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు. నిరంతర అభ్యాసం, ప్రాజెక్టులపై ప్రాయోగిక అనుభవం, ఇంటర్న్‌షిప్‌లు, పరిశ్రమ గుర్తింపు పొందిన సర్టిఫికేషన్లు మరియు ఆత్మవిశ్వాసం విజయవంతమైన కెరీర్‌కు ఎంతగానో దోహదపడతాయని వివరించారు. విద్యార్థి దశ నుంచి కార్పొరేట్ ప్రపంచం వరకు తన ప్రయాణాన్ని వివరిస్తూ, మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో 72 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కెరీర్ ప్రణాళిక, ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు, కార్యాలయ సంస్కృతి, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# 3 లక్షల విలువైన డిఫెన్స్ మద్యం, కారు సీజ్

### నిందితుడి కోసం గాలింపు: ఎక్సైజ్ సీఐ సునీల్ కుమార్

**నర్సీపట్నం , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని జోగినాధునిపాలెం సమీపంలో గురువారం నిర్వహించిన తనిఖీల్లో రూ.3 లక్షల విలువైన డిఫెన్స్ మద్యంతో పాటు దానిని తరలిస్తున్న కారును స్వాధీనం చేసుకున్నట్లు నర్సీపట్నం ఎక్సైజ్ సర్కిల్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. విలేకరుల సమావేశంలో ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం.. మాకవరపాలెం మండలం వజ్రగడ గ్రామానికి చెందిన అప్పలనాయుడు కారులో డిఫెన్స్ మద్యం తరలిస్తుండగా ఎక్సైజ్ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఎక్సైజ్ అధికారులను గమనించిన అప్పలనాయుడు అక్కడి నుంచి పరారయ్యాడని అయితే కారు డ్రైవర్ జెర్రిపోతుల గోవిందరావును అదుపులోకి తీసుకున్నారు. కారులో 8 రకాల బ్రాండ్లకు చెందిన మొత్తం 44 డిఫెన్స్ మద్యం బాటిళ్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న నిందితుడు అప్పలనాయుడు కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని సీఐ సునీల్ కుమార్ తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఈశ్వరరావు, నర్సీపట్నం ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దళితుల సమస్యలపై ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం



**పెందుర్తి , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ గౌరవ చైర్మన్ కె.ఎస్.జవహర్ ఆదేశాల మేరకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు రావాడ సీతారాం పెందుర్తి ఎమ్మార్వో కార్యాలయంలో దళితుల సమస్యలపై ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గం పరిధిలోని పలువురు దళితులు తమ సమస్యలను నేరుగా కమిషన్ సభ్యుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా భూ ఆక్రమణలు, అసైన్డ్ భూముల రక్షణ, పట్టాదారు సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎదురవుతున్న ఇబ్బందులు, గృహ స్థలాల సమస్యలు, స్మశాన వాటికలకు సంబంధించిన సమస్యలు, రహదారులు, తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల కొరతతో పాటు ఇతర సామాజిక సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు. వినతులను పరిశీలించిన సభ్యులు రావాడ సీతారాం ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా సంబంధిత రెవెన్యూ మరియు ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు 'పీఎం-రాహత్' పథకం ఒక గొప్ప వరం

## అనకాపల్లి జిల్లా అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు



**అనకాపల్లి , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆదేశాల మేరకు, రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ ఉచిత వైద్యం అందించే 'పీఎం-రాహత్' పథకంపై శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎల్.మోహన రావు, జిల్లా రవాణా శాఖ అధికారి జి.మనోహర్, ఎన్టీఆర్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రవికుమార్, అడిషనల్ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ స్వప్న, ఇతర ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు, పోలీస్ మరియు రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు మరియు జిల్లా రవాణా శాఖ అధికారి జి.మనోహర్ మాట్లాడుతూ, 'పీఎం-రాహత్' పథకం యొక్క ప్రాముఖ్యతను వివరించారు: ఉచిత నగదు రహిత చికిత్స : రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు, వారి పేద-ధనిక తేడా లేకుండా, రూ.1.50 లక్షల వరకు పూర్తి ఉచితంగా నగదు రహిత చికిత్స అందించబడుతుంది. 7 రోజుల వరకు ఉచిత వైద్యం: ప్రమాదం జరిగిన నాటి నుండి వరుసగా 7 రోజుల పాటు ఎటువంటి నగదు చెల్లించాల్సిన అవసరం లేకుండా ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందుతాయి. గోల్డెన్ అవర్ ప్రాముఖ్యత: ప్రమాదం జరిగిన మొదటి 60 నిమిషాలు ఎంతో కీలకమైనవి. ప్రమాదం జరిగిన 24 గంటల లోపు బాధితుడిని గుర్తింపు పొందిన ఆసుపత్రిలో చేర్చాలి. తక్షణమే 100, 112 లేదా 108 అంబులెన్స్ సేవలను ఉపయోగించుకోవాలి. గుడ్ సమారిటన్ (రహ్-వీర్) ప్రోత్సాహకం: ప్రమాద బాధితులను సమయానికి ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన వ్యక్తులకు (గుడ్ సమారిటన్ / రహ్-వీర్) ప్రభుత్వం రూ.25,000 నగదు బహుమతిని అందిస్తుంది. అలాగే, వారికి పోలీస్ లేదా చట్టపరమైన వేధింపులు ఏమీ ఉండవు.

**సమన్వయ లోపం లేకుండా ఆసుపత్రుల భాగస్వామ్యం:**

ఈ పథకం అమలుకు సంబంధించి 'పీఎం-రాహత్' పోర్టల్/యాప్‌లో నమోదు, పోలీస్ శాఖ చెల్లించాల్సిన విధులు మరియు ఆసుపత్రుల యంత్రాంగం అనుసరించాల్సిన విధానాలపై అధికారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు.

**అనకాపల్లి జిల్లా మరియు పరిసర ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న ఆసుపత్రులు:**

అనకాపల్లి జిల్లా పరిధిలోని 8 ప్రభుత్వ మరియు 5 ప్రైవేట్ ఆసుపత్రులు సహా విశాఖపట్నం సిటీలోని అనుబంధ ఆసుపత్రులతో కలిపి మొత్తం 43 గుర్తింపు పొందిన ఆసుపత్రులలో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి. అనకాపల్లి ప్రైవేట్ ఆసుపత్రులు: సత్యదేవ్ హాస్పిటల్, ఉషా ప్రైమ్ హాస్పిటల్. నర్సీపట్నం ప్రైవేట్ ఆసుపత్రులు: అక్షయ హాస్పిటల్, శ్రీ లలిత హాస్పిటల్. చోడవరం ప్రైవేట్ ఆసుపత్రి: సంజీవిని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్. ప్రభుత్వ ఆసుపత్రులు: డిస్ట్రిక్ట్ హాస్పిటల్ (అనకాపల్లి), ఏరియా హాస్పిటల్ (నర్సీపట్నం), మరియు కె.కోటపాడు, కోటవురట్ల, వి.మాడుగుల, ఎలమంచిలి, చోడవరం, నక్కపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రాలు . మానవత్వంతో స్పందించి, ప్రమాద బాధితులను కాపాడటానికి ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని, 'పీఎం-రాహత్' పథకంపై ప్రజలందరూ అవగాహన పెంచుకోవాలని పోలీస్ యంత్రాంగం విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో డీఎస్పీ జి.ఆర్.ఆర్.మోహన్, సిఐలు బాల సూర్యారావు, వెంకటనారాయణ, ప్రేమ కుమార్, రామచంద్ర రావు, సతీష్, రమణయ్య, ఎస్సైలు సురేష్ బాబు, విక్టోరియా రాణి, రవాణా శాఖ, ప్రభుత్వ మరియు ప్రైవేటు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలూ ఈ విటమిన్లు అందేలా చూసుకోండి!

**విశాఖపట్నం , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** ఆరోగ్య పరిరక్షణలో సమతుల్య ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. మహిళలు తమ డైట్‌లో కచ్చితంగా పోషకాలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. మహిళలు వయస్సు పెరిగే కొద్దీ అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటారు. రుతుస్రావం నుంచి ప్రెగ్నెన్సీ, డెలివరీ, మెనోపాజ్ వరకూ ఇలా శరీరంలో అనేక మార్పులు చోటుచేసుకుం టాయి. రక్తహీనత, నీరసం, అలసట, తలనొప్పి, రోగ నిరోధకశక్తి తగ్గటం, ప్రెగ్నెన్సీ సంబంధిత రుగ్మతలు, రొమ్ము క్యాన్సర్, ఆర్థరైటిస్, ఓవేరియన్, పాలీసిస్టోసిస్ వంటి సమస్యలతో ఎక్కువగా ఇబ్బందులు పడుతుంటారు. వయస్సు రీత్యా మహిళలకు శరీరంలో వచ్చే మార్పుల కారణంగా వారికి పలు రకాల విటమిన్లు అవసర మవుతాయి. మగవారితో పోలిస్తే మహిళలకు ప్రత్యేకంగా కొన్ని విటమిన్లు అవసరమవుతాయి. వాటి గురించి ఇప్పుడు తెలుసు కుందాం. విటమిన్-ఎ : మహిళల ఆరోగ్యానికి విటమిన్లు కీలక మైంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఎముకలు, దంతాలు ఆరోగ్యంగా ఉండటానికి 'ఎ' విటమిన్ తీసుకోవటం అత్యంత అవసరం. దినికోసం టమోటా, క్యారెట్, బప్పాయి, గుమ్మడికాయ, పాలకూర, చేపలు, పాలు, గుడ్లు, పుచ్చకాయ వంటివి ప్రతిరోజూ తీసుకుంటుం డాలి. విటమిన్-సి : రోగ నిరోధక శక్తికి పెంపొందించుకోవటానికి తప్పకుండా రోజువారీ డైట్‌లో తీసుకోవాలి. ఇది రొమ్ము క్యాన్సర్ వంటి వ్యాధులను నిరోధిస్తుంది. గర్భిణులు, పాలిచ్చే తల్లుల ఆరోగ్యానికి ఇది ఎంతో అవసరం. ఇది సిట్రస్ ఫ్రూట్స్, బంగాళా దుంపలు, స్ట్రాబెర్రీస్, టమాటో, జామ, ఉసిరి వంటి వాటిలో లభిస్తుంది. విటమిన్-డి : శరీరంలో కాల్షియం పెరుగుదలకు అవసరమైన 'డి' విటమిన్ మహిళల ఆరోగ్యానికి అత్యంత అవసరం.

# జిల్లా లో పెండింగ్లో ఉన్న ఇంజనీరింగ్ పనులను సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష : ఐటీడీఏ ప్రాజెక్టర్ అధికారి ఆదిత్య వర్మ



**అల్లూరి జిల్లా పాడేరు , ఆగస్టు. 06 ( మనం న్యూస్ ) :** జిల్లా లో పెండింగ్ ఉన్న ఇంజనీరింగ్ పనులను త్వరత గతిన పూర్తి చేయాలని, ట్రైబల్ వెల్ఫేర్, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ విభాగ అధికారులతో, కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో 11 మండలాల వివిధ ఇంజనీరింగ్ శాఖల ఏఈస్, డీఈస్, ఈఈలు, ఏఇలతో కాంట్రాక్టర్ల తో సమావేశం నిర్వహించిన ఐటిడిఏ ప్రాజెక్టర్ గారి ఆదిత్య వర్మ ఈ ఈ సమీక్ష సమావేశంలో ఐటిడిఏపిఓ మాట్లాడుతూ ప్రతి పథకం కింద మంజూరైన స్కూల్, అంగన్వాడీ, ఆరోగ్య కేంద్రాలు, పీహెచ్సీల భవనాలు , రహదర్లా పనులు , జిల్లాలో వివిధ స్టేజిలలో పూర్తికాని పనుల పురోగతిపై పిఒ ఆరా తీశారు. పనులలో పురోగతి అలసత్వం లేకుండా పనులు పూర్తి చేయాలన్నారు. పనులలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. పనులలో ఏమైనా క్షేత్ర సాయి సమస్యలు ఉంటే క్షేత్ర సాయి పరిశీలన ఫోటోలతో సహా నివేదిక సమర్పించాలని ఆదేశించారు. పూర్తయిన పనుల బిల్లుల వివరాలు కాంట్రాక్టర్లు చెల్లించవలసిన బిల్లులపై పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ఇంజనీరింగ్ శాఖల ఈ ఈ ల దగ్గర పూర్తిస్థాయి నివేదిక ఉండాలని పేర్కొన్నారు. మండలాల వారీగా కాంట్రాక్టర్స్ ఎంతమంది పనిచేస్తున్నారో వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అలాగే జిల్లా లో వారు చేపట్టిన పనులు వాటి పురోగతి కాంట్రాక్టర్స్ పనితీరుపై ఆరా తీశారు. కాంట్రాక్టర్స్ పనుల పురోగతి లో ఇబ్బందులు కలిగించేలా ఉంటే సంబంధిత అధికారులు నివేదిక సమర్పించాలని తెలియజేశారు. ప్రతి పని యొక్క వివరాలు, పూర్తయిన తేదీ నివేదికలో ఉండాలని తెలిపారు. ప్రతి పని రోజు వారి జరుగుతున్న పనులయొక్క పురోగతి , క్షేత్ర స్థాయిలో సిబ్బంది దగ్గర ప్రగతి నివేదిక ఉండేవిధంగా చూసుకోవాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ తో పని చేయించే బాధ్యత జిల్లా అధికారులదేనని ప్రాజెక్టర్ అధికారి పేర్కొన్నారు. జిల్లా అధికారులు పనుల పురోగతిపై మరింత వేగవంతం చేయాలని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్ డబల్యు ఎస్ ఈ ఈ నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, ట్రైబల్ వెల్ఫేర్, 11 మండలాల డిఇ లు , ఏఈలు కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.